జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 139 బుధవారం 15 అక్టోబరు- 2025 పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435



## విశాఖ ఏఐ హబ్ పై

# గూగుల్ కీలక ప్రకటన

## ఐదేళ్లలో రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడి...

- విశాఖలో భారీ ఏఐ హబ్ ఏర్పాటుకు గూగుల్ ఒప్పందం
- ఐదేళ్లలో రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడికి ప్రణాళిక
- అమెరికా తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గూగుల్ కేంద్రం
- ప్రపంచాన్ని కనెక్ట్ చేసేలా సముద్రగర్భ కేబుల్ నెట్‌వర్క్
- విశాఖను గ్లోబల్ కనెక్టివిటీ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- ఢిల్లీలో సీఎం చంద్రబాబు సమక్షంలో చారిత్రక ఒప్పందం



అమరావతి, అక్టోబర్ 14(సందేశం టైమ్స్) : ఏపీ రాష్ట్ర రూపురేఖలను మార్చే ఓ చరిత్రాత్మక ఒప్పందం కుదిరింది. టెక్నాలజీ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. రాబోయే ఐదేళ్లలో ఏకంగా 15 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 1,33,000 కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు గూగుల్ క్లౌడ్ గ్లోబల్ సీఈఓ థామస్ కురియన్ ప్రకటించారు. అమెరికా వెలుపల గూగుల్ నిర్మించబోయే అతిపెద్ద ఏఐ కేంద్రం ఇదే కావడం విశేషం. ఈ చరిత్రాత్మక ఒప్పందంపై ఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హెూటల్‌లో ఏపీ ప్రభుత్వం, గూగుల్ ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌తో పాటు గూగుల్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

మిగతా 2లో...




## పల్లె పండగ 2.0తో

# గ్రామాల రూపురేఖలు మార్చేయాలి:

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

2 లో

పల్లె పండగ 2.0 కార్యక్రమంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష ఏపీ గ్రామీణ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం తొలి దశ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచన మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు కీలక దిశానిర్దేశం

## విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్..

## చారిత్రాత్మక ముందడుగు అన్న పవన్ కల్యాణ్



అమరావతి, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్) :ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ పట్నంలో గూగుల్ సంస్థ భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుండటంపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, గూగుల్ మధ్య కుదిరిన ఈ ఒప్పందం ఒక చారిత్రాత్మక ముందడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడితో భారతదేశంలోనే మొట్టమొదటి గిగావాట్-స్కేల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్‌ను విశాఖలో స్థాపించనుండటం రాష్ట్రానికి, దేశానికి గర్వకారణమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ పరిణామం డిజిటల్ రంగంలో భారతదేశ స్థానాన్ని ప్రపంచ స్థాయిలో మరింత బలోపేతం చేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

మిగతా 2లో...

## ఎన్నికలు.... 71 మందితో

## తొలి జాబితా ప్రకటించిన బీజేపీ...

### బరిలో డిప్యూటీ సీఎంలు



బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ తొలి జాబితా 71 మంది అభ్యర్థుల పేర్లు ప్రకటించిన కమలం పార్టీబరిలో ఇద్దరు ప్రస్తుత, ఇద్దరు మాజీ ఉప ముఖ్యమంత్రులుమాజీ ఎంపీలు రామ్ కృపాల్ యాదవ్, సునీల్ పింటూలకు టికెట్లు ప్రభుత్వాన్ని కాపాడిన కాంగ్రెస్ మాజీ నేతకు బహుమతి అనుభవం, కొత్తవారికి జాబితాలో సమ ప్రాధాన్యం

2 లో

## రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం:

## హెూంమంత్రి అనిత




అమరావతి, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్) : గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేసే ందుకు ఒప్పందం శుభ పరిణామమని హెూం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర చరిత్రలో ఇదొక సువర్ణ అధ్యాయంగా అభివర్ణించారు. గూగుల్ డేటా సెంటర్ రాకతో ఉత్తరాంధ్ర ప్రపంచ పటంలో నిలవనుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. గతంలో సీఎం చద్రబాబు హైదరాబాద్?లో హైటెక్ సిటీ అభివృద్ధి చేశారని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్?గా తీర్చిదిద్దబో తున్నారని అన్నారు. ఆనాడు హైదరా బాద్?కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చారని.. ప్రస్తుతం విశాఖకు గూగుల్?ను తీసుకొస్తున్నారని పేర్కొన్నారు.

మిగతా 2లో...

## లిక్కర్ స్కాంలో సిట్ దూకుడు..


## పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో సోదాలు



అమరావతి, అక్టోబర్ 14( (సందేశం టైమ్స్) :మద్యం కుంభకోణం కేసులో ఏ4 నిందితుడిగా ఉన్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో ఏపీ సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో నలుగురు సిట్ అధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. ఏపీ లిక్కర్ స్కాం డబ్బులు పీఎల్ఆర్ ప్రాజెక్టులోకి మళ్లించినట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో ఈ సోదాలు జరుగుతున్నాయి. పీఎల్ఆర్ ప్రాజెక్టులోకి రూ.15 కోట్లు, డికాట్ లాజిస్టిక్స్ నుంచి రూ. 25 కోట్లు మళ్లించినట్టు సిట్ గుర్తించింది. దీంతో నిధుల మళ్లింపుపై పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్‌లో సిట్ బృందం ఆధారాలు సేకరిస్తోంది.

## పేదవాడి ఆరోగ్యానికి అండగా ప్రభుత్వం:

## ఎంపీ కేశినేని



విజయవాడ,అక్టోబర్ 14(సందేశం టైమ్స్) :గవర్నమెంట్ హాస్పిటల్‌లో అభివృద్ధిపై ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో ఏమేమి లోటుపాట్లు ఉన్నాయనే అంశంపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్పిటల్లో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించామని.. తాము ఊహించిన దానికన్నా డాక్టర్లు ఎక్కువ అభివృద్ధి చేస్తున్నారన్నారు. పెద్దపెద్ద హాస్పిటల్స్‌లో అవ్వని ఆపరేషన్స్ ప్రభుత్వ హాస్పిటల్లో చేసి కేసులు సాల్వ్ చేస్తున్నారని తెలిపారు.వైద్యులు కొన్ని రిక్వైర్మెంట్స్ అడిగారని.. వాటిని త్వరలోనే వాళ్లకు అందజేస్తామని వెల్లడించారు.

## ఫోన్‌పే చెయ్.. పించన్ ఇప్పిస్తా..

రామగిరి,అక్టోబర్ 14(సందేశం టైమ్స్) : వికలాంగత్వం ఎక్కువగా ఉండి పింఛన్ రావాలంటే తనకు డబ్బు పంపాలంటూ ఓ వ్యక్తి మండలంలోని పలువురు దివ్యాంగులకు ఫోన్ చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటి వరకు దాదాపు 10మందికిపైగా ఫోన్ చేసి తన పేరు శివ అని, కలెక్టర్ ఆఫీసులో పని చేస్తున్నానని చెప్పి, డబ్బు వసూళ్లకు పూనుకున్నట్లు సమాచారం. చెన్నేకొత్తపల్లిలో దివ్యాంగుల సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు వెళ్లినప్పుడు మీ పర్సెంటేజీ తగ్గించారని,దీంతో పింఛన్ రాదని, పర్సెంటేజీ ఎక్కువగా వేయాలంటే రూ.25వేలు తనకు ఫోన్‌పే చేయాలంటూ డిమాండ్ చేస్తున్నట్లు బాధితులు తెలిపారు. ఇప్పుడు మీవద్ద ఎంత ఉంటే అంత పంపండి. మిగతాది తర్వాత చూద్దాం అంటూ బేరసారాలకు దిగుతున్నట్లు బాధితులు వాపోతున్నారు. మరికొందరికి ఫోన్ చేసి మీ పింఛన్ నెలకు రూ.15వేలు వచ్చేలా చేస్తానని, దానికి ఖర్చు ఎక్కువ అవుతుందని, అయితే అది ఇప్పుడు కాదు మళ్లీ నెలలో చేస్తానని చెప్పినట్లు తెలిసింది.

## కారుకూతలు కూస్తే తోలు తీస్తాం..

## జోగికి కొల్లు రవీంద్ర వార్న్



అమరావతి, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్) : విజయవాడలో మద్యం దుకాణాల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు మంత్రి కొల్లు రవీంద్ర. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అమలును మంత్రి స్వయంగా పరిశీలించారు. యాప్ ఉపయోగాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో జోగి రమేష్.. చంద్రబాబు ఇంటికి వచ్చినందుకే వైసీపీ నేతలు డిపాజిట్లు కోల్పోయి పార్టీ అడ్రెస్ గల్లంతైందన్నారు. మళ్లీ చంద్రబాబు ఇంటికొస్తా అంటున్న జోగిరమేష్ కారుకూతలు కూస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని జనార్దన్ రావు స్పష్టమైన వాంగ్మూలం ఇచ్చారన్నారు.

మొదటి పేజీ తరువాయి

## విశాఖ ఏఐ హబ్ పై గూగుల్ కీలక ప్రకటన

## ఐదేళ్లలో రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడి...

ఈ సందర్భంగా థామస్ కురియన్ మాట్లాడుతూ... "భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారంతో విశాఖలో 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ హబ్‌ను ప్రారంభిస్తున్నాం. భవిష్యత్తులో దీని సామర్థ్యాన్ని మరింత పెంచుతాం" అని తెలిపారు. ఈ హబ్ ద్వారా విశాఖపట్నాన్ని అంతర్జాతీయ స్థాయి కనెక్టివిటీ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసి, అంతర్జాతీయ నెట్‌వర్క్‌తో అనుసంధానించనున్నట్లు వివరించారు. ఈ కేంద్రంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన టెన్సర్ ప్రాసెసింగ్ యూనిట్లను (టీపీయూ) వాడతామని, ఇవి ఏఐ ప్రాసెసింగ్‌కు రెట్టింపు వేగాన్ని అందిస్తాయని కురియన్ పేర్కొన్నారు. గూగుల్ సెర్చ్, యూట్యూబ్, జీమెయిల్ వంటి ఎన్నో సేవలను ఇకపై భారత్ నుంచే ప్రపంచానికి అందించే అవకాశం కలుగుతుందన్నారు. "ఈ హబ్ ద్వారా కేవలం టెక్నాలజీని అందించడమే కాకుండా, స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ప్రపంచ స్థాయి ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దుతాం. 2047 వికసిత్ భారత్ లక్ష్యంలో ఇది మా భాగస్వామ్యం" అని ఆయన అన్నారు.

## విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్..

## చారిత్రాత్మక ముందడుగు అన్న పవన్ కల్యాణ్

ఈ కీలక ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ఆవిష్కరణలు వేగవంతం అవుతాయని, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని పవన్ కల్యాణ్ అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో యువ నిపుణులకు సాధికారత లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి మార్గనిర్దేశం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, దీనిని సాకారం చేసేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు పవన్ కల్యాణ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ లకు కూడా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ భవిష్యత్తు నిర్మాణానికి కట్టుబడి ఉన్న గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్, థామస్ కురియన్ సహా గూగుల్ క్లౌడ్ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి:

ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవంతమయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

## ఎన్నికలు.... 71 మందితో తొలి జాబితా ప్రకటించిన బీజేపీ...

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు-2025 సమీపిస్తున్న వేళ బీజేపీ ప్రచారంలో వేగం పెంచింది. ఎన్డీఏ కూటమిలో సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చిన వెంటనే, మంగళవారం 71 మంది అభ్యర్థులతో కూడిన తమ తొలి జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో పలువురు ప్రముఖులకు, కీలక నేతలకు చోటు కల్పించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రులుగా ఉన్న ఇద్దరు నేతలను బీజేపీ మళ్లీ ఎన్నికల బరిలోకి దింపింది. ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి ముంగేర్ జిల్లాలోని తారాపూర్ నుంచి, మరో ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్ నుంచి పోటీ చేయనున్నారు. వీరితో పాటు ఇద్దరు మాజీ ఉప ముఖ్యమంత్రులు తార్కిషోర్ ప్రసాద్‌కు కతిహార్ నుంచి, రేణు దేవికి పశ్చిమ చంపారన్ జిల్లాలోని బెట్టియా నుంచి టికెట్లు కేటాయించారు. ఈ జాబితాలో ఇద్దరు మాజీ ఎంపీలకు కూడా అవకాశం కల్పించడం గమనార్హం. రామ్ కృపాల్ యాదవ్‌ను పాట్నా జిల్లాలోని దానాపూర్ నుంచి, సునీల్ కుమార్ పింటూను సీతామర్హి నుంచి అభ్యర్థులుగా ప్రకటించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ సీట్ల పంపకాల్లో భాగంగా సీతామర్హి స్థానం జేడీయూకు వెళ్లడంతో పింటూ పోటీ చేయలేకపోయారు. అలాగే, అంతర్జాతీయ షూటర్, సిట్టింగ్ ఎమ్మెల్యే అయిన శ్రేయసి సింగ్‌కు జమూయి స్థానం నుంచి మరోసారి అవకాశం ఇచ్చారు. కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన సిద్ధార్థ సౌరవ్‌కు బిక్రమ్ నియోజకవర్గ టికెట్ కేటాయించారు. గతంలో నితీశ్ కుమార్ ప్రభుత్వం విశ్వాస పరీక్షను ఎదుర్కొన్నప్పుడు, ప్రభుత్వాన్ని కాపాడటంలో సౌరవ్ కీలక పాత్ర పోషించారు. ఆయనకు టికెట్ ఇవ్వడం ద్వారా పార్టీ విధేయతకు పట్టం కట్టినట్లు స్పష్టమవుతోంది.

ఇక ఇతర ముఖ్య నేతలలో ఆరోగ్య శాఖ మంత్రి మంగళ్ పాండే సివాన్ నుంచి, పరిశ్రమల శాఖ మంత్రి నితీశ్ మిశ్రా ఝంఝార్‌పూర్ నుంచి పోటీ చేయనున్నారు. అనుభవజ్ఞులైన నేతలతో పాటు కొత్త ముఖాలకు కూడా ఈ జాబితాలో ప్రాధాన్యం ఇచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మిగిలిన అభ్యర్థుల పేర్లతో రెండో జాబితాను త్వరలోనే విడుదల చేసే అవకాశం ఉంది.

## రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం: హోంమంత్రి అనిత

సాంకేతికతతో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్ర వాసిగా ఎంతో సంతోష పడుతున్నానని అన్నారు మంత్రి. విశాఖను ఐటీ హబ్‌గా మార్చుతున్న సీఎం చంద్రబాబుకు, ఐటీ మంత్రి లోకేష్‌కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌కు విశాఖ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు హోంమంత్రి అనిత. గూగుల్ రాక ఏపీలో గేమ్ ఛేంజర్: యార్లగడ్డ టెక్ ప్రపంచంలో ఏపీకి చారిత్రాత్మక రోజు అని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట రావు అన్నారు. గూగుల్ క్లౌడ్?తో ఏపీ ప్రభుత్వం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని తెలిపారు. గూగుల్ ఆంధ్రప్రదేశ్?లో అడుగుపెట్టిందని.. డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త అధ్యాయమని పేర్కొన్నారు.

# విద్యార్థుల ఫలితాల మెరుగుదలకు కలెక్టర్ సూచనలు



(సందేశం టైమ్స్) జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్, సంక్షేమ వసతిగృహాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతి సబ్జెక్టులో కనీసం 70 శాతం మార్కులు సాధించేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులకు ఆదేశించారు. మంగళవారం సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంక్షేమ శాఖ, విద్యాశాఖ, కేజీబీవీ ప్రత్యేక అధికారులు పాల్గొన్న సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెసిడెన్షియల్ మరియు కేజీబీవీ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టినపుడు ఎవరైనా విధుల్లో లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, రోజువారీ హాజరు నివేదికలు సమర్పించాలని సూచించారు. పాఠశాలలకు సరఫరా అయ్యే గ్రుడ్లు, పాలు, చికెన్, వంటసామాగ్రి సమయానికి చేరుతున్నాయా లేదో పరిశీలించాలని, భోజనం నాణ్యత కాపాడేలా కాంట్రాక్టర్‌లపై పర్యవేక్షణ కొనసాగించాలని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థికి ఆర్‌బీఎస్‌కే వైద్యులచే ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్ కార్డులు రూపొందించాలని ఆదేశించారు. కేజీబీవీ పాఠశాలల్లో త్రాగునీరు, టాయిలెట్స్, ట్యాప్స్, సీలింగ్ ఫ్యాన్స్, లైట్స్ వంటి సదుపాయాల మరమ్మతులు తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి, నాణ్యమైన భోజనం, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ మంచి ఫలితాల సాధనపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశానికి ఎస్.టి., ఎస్.సి., బి.సి., మైనార్టీ సంక్షేమ అధికారులు శంకర్, దయానంద రాణి, నరసింహరావు, శ్రీనివాస్ నాయక్, డీఈఓ అశోక్, జీసీడీఓ పూలన్, టీజీడబ్ల్యుఐసీడీఈ రమేష్, డీసీఓలు, కేజీబీవి ప్రత్యేక అధికారులు తదితరులుహాజరయ్యారు.

## 18న తెలంగాణ రాష్ట్ర బంద్ను విజయవంతం చేయండి...

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా...



(సందేశం టైమ్స్) కోదాడ:- బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ లో పార్టీలకతీతంగా సమస్త బీసీ శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోనుగోటి రంగా అన్నారు. కోదాడ పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ...జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో జరిగే ఈ బంద్ కు రాష్ట్రం లోని విద్యా సంస్థలు వ్యాపార వర్గాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీల రాష్ట్ర బంద్ ద్వారా బీసీల ఐక్యతను, చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని ఆయన హెచ్చరించారు. బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని ఆయనప్రశ్నించారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమం వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని బీసీ వ్యవస్థకు మేలు జరిగే ఉద్యమం అని, ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ శ్రేణులు కలిసి వచ్చి ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ బీసీలు జేఏసీలుగా ఏర్పడి బంద్ను విజయవంతంచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేట శివాజీ ,కోదాడ నియోజకవర్గ జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ, బీసీ సంఘాల నేతలు, హరి కరుముళ్ళ బాబుద్దీన్ యశ్వంత్ అజయ్ జశ్వంత్ అర్షద్ గోపీచంద్ తదితరులుపాల్గొన్నారు

# సైబర్ మోసాలు పాల్పడిన నిందితుడు అరెస్ట్


## పోలీసుల ప్రత్యేక నిఘాతో పట్టుబడిన సైబర్ నేరగాడు




(సందేశం టైమ్స్)సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 సంగారెడ్డి జిల్లాసైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించిన సంగారెడ్డి జిల్లా పోలీసులు మరో కేసును ఛేదించారు. "డక్ చాట్ క్లబ్" అనే మొబైల్ యాప్ ద్వారా నకిలీ ప్రొఫైల్ సృష్టించి, ప్రేమ పేరుతో ఓ ఇంజనీరింగ్ విద్యార్థిని మోసగించిన నిందితుడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (CCS), హత్నూర పోలీస్ స్టేషన్, మరియు డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (D4C) సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో నిందితుడు సీలం సంజయ్ కుమార్ (19), ప్రకాశం జిల్లా మార్కాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని అరెస్ట్ చేశారు. మోసపోయిన మొత్తం రూ. 10 లక్షలకు పైగావివరాల్లోకి వెళితే, హత్నూర మండలానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి ఆన్‌లైన్‌లో "డక్ చాట్ క్లబ్" యాప్ ద్వారా ఓ అమ్మాయి పేరుతో చాటింగ్ ప్రారంభించాడు. జనవరి నుండి ఏప్రిల్ మధ్యకాలంలో ప్రేమ పేరుతో నమ్మకం పెంచి, వీడియో కాల్స్ పేరిట బెదిరించి, మొత్తం రూ. 10,33,000/- ను UPI ద్వారా బదిలీ చేయించుకున్నారు. ఈ ఘటనపై బాధితుడు ఆగస్టు 1వ తేదీన సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయగా, క్రైమ్ నెంబర్ 146/2025, సెక్షన్ 318(4) BNS, సెక్షన్ 66(D) IT చట్టం కింద హత్నూర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఒకరు అరెస్ట్ మరొకరు పరారీలోసాంకేతిక ఆధారాలు సేకరించిన CCS బృందం ప్రధాన నిందితుడు సీలం సంజయ్ కుమార్ ను అదుపులోకి తీసుకుంది. ఇతని వద్ద నుంచి రూ. 3,63,000/-, ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని జుడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఇతనికి సహకరించిన మరొక నిందితుడు గడ్డం ప్రకాశ్ (మార్కాపూర్ గ్రామం, ప్రకాశం జిల్లా) ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పౌరులకు హెచ్చరిక ఎస్పీ సూచనఈ సందర్భాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, "ఆన్‌లైన్‌లో అపరిచితులతో స్నేహాలు, డబ్బు లావాదేవీలు చేయడం మోసాలకు దారి తీయొచ్చు. అప్రమత్తంగా ఉండండి" అని హెచ్చరించారు. ఎవరికైనా సైబర్ మోసాలు ఎదురైతే సైబర్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయమని లేదా www.cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించినవారు:ఎన్. వేణుగోపాల్ రెడ్డి (డీఎస్పీ - D4C సంగారెడ్డి)వి. శివకుమార్ (సిసిఎస్ ఇన్‌స్పెక్టర్)మొహమ్మద్ నయీం ఉద్దీన్ (సర్కిల్ ఇన్‌స్పెక్టర్, జిన్నారం)పి. రాము నాయుడు (సిసిఎస్ ఇన్‌స్పెక్టర్)కె. శ్రీకాంత్ (ఎస్ఐపీ, సిసిఎస్ సంగారెడ్డి)సిసిఎస్, D4C మరియు హత్నూర పోలీస్ స్టేషన్ సిబ్బందిఈ బృందాన్ని ఎస్పీ ప్రత్యేకంగాఅభినందించారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలల విద్యార్థుల సంక్షేమంపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలి : జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



(సందేశం టైమ్స్): జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యా నాణ్యత, భోజనం, ఆరోగ్యం, మరియు ఇతర మౌలిక వసతులపై సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, వృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మంగళవారం హైదరాబాద్‌లోని కార్యాలయం నుండి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంక్షేమ, విద్యా శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ, విద్యార్థులకు అందిస్తున్న సేవలను పర్యవేక్షిస్తూ, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, "రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం. యాజమాన్యం సైతం పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి సామాజిక బాధ్యతగా సహకరించాలి" అని పేర్కొన్నారు.అతను జిల్లాల కలెక్టర్లను ఉద్దేశిస్తూ, ప్రతి విద్యార్థి పాఠశాలలోనే ఉండేలా చూడాలని, బోధన నాణ్యత, ఆరోగ్య సేవలు, వసతుల అమలు పట్ల నిరంతర పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. విద్యా సంవత్సరమంతా విద్యార్థులకు ఎటువంటి ఆటంకం లేకుండా బోధన కొనసాగించాలన్నారు.ఈ సమావేశంలో ఎస్టీ సంక్షేమ అధికారి శంకర్, ఎస్సీ సంక్షేమ అధికారి దయానంద రాణి, జిల్లా విద్యాధికారి ఆశోక్ తదితరులుపాల్గొన్నారు.

# తెలంగాణలోని ఈ జిల్లాల్లో వర్షాలు



(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14, 2025, తెలంగాణలోని ఈ జిల్లాల్లో వర్షాలుతెలంగాణకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వర్ష సూచన చేసింది. ఈ మేరకు మంగళవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, WGL, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి, RR, HYD, మేడ్చల్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందనిహెచ్చరించింది.

# మోషయ్య మాదిగ గారికి ఘనంగా నివాళులర్పించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



(సందేశం టైమ్స్)నడిగూడెం మండలం, చాకిరాల గ్రామం, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్):ఎంఎస్పి నడిగూడెం మండల అధ్యక్షులు మిట్టగణుపుల మోషయ్య మాదిగ గారి అకాల మరణం పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు ఘనంగా నివాళులర్పించారు. మోషయ్య గారి స్వగ్రామమైన చాకిరాలలో ఈ రోజు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తరువాత ఆయన కుటుంబ సభ్యులు సతీమణి బుజ్జి, కుమారుడు సందీప్ లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మోషయ్య మాదిగ గారు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ సాధనలో, సామాజిక సమానత్వ పోరాటంలో కీలక పాత్ర పోషించారని, ఆయన త్యాగం, పోరాట పటిమ మరువలేనిదని మందకృష్ణ మాదిగ గారు అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆయన పేరును ఎప్పటికీ స్మరించుకుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్–ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులుపాల్గొన్నారు.

# ఈ మూడు దగ్గు సిరప్లు డేంజర్: WHO హెచ్చరిక




(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 14 అక్టోబర్ భారతదేశానికి చెందిన మూడు ఫార్మాస్యూటికల్ కంపెనీల తయారీ దగ్గు మందులు ఆరోగ్యానికి ప్రమాదకరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) తీవ్ర హెచ్చరిక జారీ చేసింది. ఇటీవల ఈ సిరప్లు వాడిన 22 మంది చిన్నారులు మృతి చెందినట్లు ఆరోపణల నేపథ్యంలో ఈ హెచ్చరిక వెలువడింది. WHO జారీ చేసిన లిస్టులో మహారాష్ట్రకు చెందిన శ్రేసన్ ఫార్మా తయారు చేసిన 'కోల్డ్రిఫ్' దగ్గు సిరప్ ప్రధానంగా ఉంది. ఇదే మందు సేర్చే ప్రమాదకర మూలకాలు ఉన్నట్లు ల్యాబ్ పరీక్షల్లో తేలింది.ఇక ఇదికాకుండా, రెడ్నెక్స్ ఫార్మా తయారు చేసిన 'రెస్పిఫ్రెష్ TR', షేప్ ఫార్మా నుంచి వచ్చిన 'రీలైఫ్' అనే సిరప్లు కూడా అనారోగ్యానికి కారణమయ్యే రసాయనాలను కలిగి ఉన్నాయని WHO వెల్లడించింది.అయితే ఈ సిరప్లు భారతదేశంలోనే విక్రయానికి ఉండి, ఇతర దేశాలకు ఎగుమతి కాలేదని ఇండియన్ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (CDSCO) WHOకి స్పష్టంగా తెలియజేసింది.వీటిని వాడకూడదని ప్రజలను హెచ్చరించడమే కాకుండా, సంబంధిత సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య నిపుణులుసూచిస్తున్నారు.

# పత్తి రైతులకు అవగాహన KAPAS ISAN APP గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్



సూర్యాపేట, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్):పత్తి రైతులకు కనీస మద్దతు ధరలు, పత్తి నాణ్యత ప్రమాణాలు మరియు KAPAS KISAN APP పై అవగాహన కల్పించేందుకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్ మంగళవారం కలెక్టర్ చాంబర్ నందు గోడపత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు KAPAS KISAN APP ద్వారా స్లాట్ బుక్ చేసుకునే ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత ఏఈఓలు రైతులకు పూర్తి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన పరికరాలను ముందుగానే సమకూర్చుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, డీఏఓ శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, మార్కెటింగ్ కమిటీ సహాయ కార్యదర్శి ఎం. వెంకట్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ దామోదర్ తదితరులుపాల్గొన్నారు.

# మంచినీటి మరమ్మత్తులకు కృషి చేసిన దొంతుల శ్రీను



(సందేశం టైమ్స్) సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 14 కౌడిపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడింది. గ్రామానికి చెందిన దొంతుల శ్రీను దృష్టికి పంచాయతీ సిబ్బంది తీసుకువచ్చారు. దీంతో దొంతుల శ్రీను స్పందించి కాలనీవాసుల మంచినీటి సరఫరా లో అంతరాయానికి సంబంధించిన అవసరమైన ఏర్పాట్లు చేసి తన వంతు సహాయం అందించి మరమ్మతులు చేపట్టారు. అనంతరం కాలనీవాసులకు తాగునీటి సౌకర్యం కల్పించడంతో కాలనీవాసులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సిసి కేబుల్ ప్రోపరైటర్, కాంగ్రెస్ యువ నాయకుడు మన్నె సురేష్, గ్రామస్తులుఉన్నారు.

# సూర్యాపేట మండలంలో ఐకెపి సెంటర్లను ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

## కెటి అన్నారం, టేకుమట్ల, యండ్లపల్లి, రత్నపురం గ్రామాలలో రైతు మహిళల ఆత్మనిర్భరతకు దోహదం



(సందేశం టైమ్స్) సూర్యాపేట మండల పరిధిలోని కెటి అన్నారం, టేకుమట్ల, యండ్లపల్లి, రత్నపురం గ్రామాల్లో కొత్తగా ఏర్పాటుచేసిన ఐకెపి (ఇంద్రక్రాంతి పావర్టీ ఎరాడికేషన్ ప్రాజెక్ట్) సెంటర్లను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి గారు సోమవారం ఘనంగా ప్రారం భించారు.ఈ సందర్భంగా వేణారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ మహిళల స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ఐకెపి సెంటర్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. రైతు మహిళలు ఉత్పత్తి, ప్రాసెసింగ్, మార్కెటింగ్ రంగాల్లో చురుకుగా పాల్గొని తమ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరచాలని సూచించారు.ప్రభుత్వం పల్లె పల్లెలో మహిళా సంఘాలను బలోపేతం చేయడానికి, వారిని చిన్న వ్యాపారాలకు ప్రోత్సహించడానికి ఐకెపి సెంటర్ల ద్వారా అనేక అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు, సర్పంచులు, మహిళా సంఘ ప్రతినిధులు, రైతులుపాల్గొన్నారు.

# చివ్వెంల మండలంలో ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ల ప్రారంభం రోళ్ల బండ తండలో ఘనంగా కార్యక్రమం





(సందేశం టైమ్స్) చివ్వెంల, అక్టోబర్ 14:చివ్వెంల మండలం రోళ్ల బండ తండ గ్రామ పరిధిలోగల ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు (14-10-2025) మధ్యాహ్నం 3:30 గంటలకు ఘనంగా జరగనుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కొప్పుల వేణారెడ్డి గారు, మాజీ సింగిల్ విండో చైర్మన్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేములపల్లి వాసుదేవరావు గారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్ గారు పాల్గొంటారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పెద్ద సంఖ్యలో రైతులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు హాజరుకావాలని చివ్వెంల మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మహేందర్ నాయక్, నరసింహా, రోజా, VBKపిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## సర్వనాశనం రాగంగా శాంతిగీతం

ఏకపక్ష ప్రేమలూ, ఏకపక్ష యుద్ధాలూ, ఏకపక్ష శాంతి ఒప్పందాల్లేని దేశ చరిత్రలు లేవు! కనీస న్యాయం కావాలని ఘోషించే వారే తరచూ వీటికి బాధితులుగా కనపడతారు. ఇక కనీవినీ ఎరుగని జీవన విధ్వంసానికి సాక్షులుగా నిలిచిన వారికి నోరెత్తే పరిస్థితీ ఉండదు. గాజాలో ఇప్పుడదే జరుగుతోంది. తాము ప్రతిపాదించిన బలవంతపు శాంతి ఒప్పందానికి అంగీకరించకపోతే సర్వనాశనాన్నే చూస్తారనే హెచ్చరికలు అగ్రరాజ్య అధినేత ట్రంప్ నుంచి రావటంతో హమాస్‌కు వేరే దారి కనపడటం లేదు. హమాస్ పూర్తిగా దిగి రావచ్చు. పాదాక్రాంతమూ కావచ్చు. ఇజ్రాయెల్%–% అమెరికా పెట్టిన అన్ని షరతులకూ అంగీకరించొచ్చు. కానీ హమాసే గాజా కాదు. హమాసే పాలస్తీనా కాదు. ప్రజలను ఒక సంస్థకు గుత్తాధిపత్యంగా భావించలేం. బాధిత ప్రజలకు న్యాయం దక్కటమే లక్ష్యమైతే శాంతి ప్రణాళిక ఆ దిశగా ఉండాలి. కానీ అందులో ఆ ఛాయల్లేవు. బాధితుల గొంతు అందులో లేదు. చిరకాలంగా వారు కోరుకుంటున్న న్యాయమూ లేదు. పాలస్తీనా సమస్య పరిష్కారానికి అందులో నిర్దిష్ట చర్యల్లేవు. రెండు దేశాల ఏర్పాటు వాగ్దానం ఊసేలేదు. ఇజ్రాయెల్ కోరుకున్న రీతిలో శాంతి ప్రణాళిక ఉందనే విమర్శలే ప్రధానంగా వినపడుతున్నాయి. సుంకాల యుద్ధాలతో నలిగిపోతున్న దేశాధినేతలకు.. ట్రంప్‌ను ప్రసన్నం చేసుకోటానికి శాంతి ప్రణాళిక ఒక సందర్భాన్ని సృష్టించింది. అది వేరే కథ!మొదటి, రెండో ప్రపంచ యుద్ధాల్లో సైతం పరాజితులు తమ విన్నపాలనూ బలంగానే విన్పించారు. పరాజితులు పరాభవ భారంతో మిగిలిపోకుండా, దాని ఆసరాగా ప్రజలను మళ్లీ యుద్ధోన్ముఖులను చేయకుండా ఉంచటానికి ప్రయత్నాలు జరిగాయి. రెండు ప్రపంచ యుద్ధాల్లో తలపడిన దేశాలన్నీ ఎంతోకొంత సమవుజ్జీలు కావటంతో పరాజితులు పూర్తిగా పాదాక్రాంతులు కాలేదు. లేచి నిలబడే స్వేచ్ఛను దక్కించుకున్నారు. లోగొంతుతో కొన్ని స్పష్టంగానే చెప్పారు. స్వంత మార్గంలో ముందుకు వెళ్లటానికి వెసులుబాట్లూ పొందారు. అందుకే పరాజిత దేశాలైన జర్మనీ, జపాన్‌లు పదేళ్లలోనే మళ్లీ పుంజుకుని ఆర్థికంగా కీలకంగా మారాయి. గాజా పరిస్థితి వేరు. 365 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగిన ఒక చిన్న ప్రాంతంలో జరిగిన బీభత్సమూ, విధ్వంసమూ ఈ శతాబ్దంలో మరెక్కడా చోటుచేసుకోలేదు. ప్రపంచంలోనే అత్యధికంగా శరణార్థులు ఉన్న చిన్న ప్రదేశం గాజా. అత్యధిక జనసాంద్రతలు కలిగిన వాటిల్లో అగ్రభాగాన ఉంది. మరణాలు, ఆస్తులు, సౌకర్యాల విధ్వంసాల గురించి ఇప్పటి వరకూ వస్తున్నవన్నీ తుది లెక్కలు కావు. ప్రాణాలు కోల్పోయిన వారు 67,000 నుంచి 84,000 మంది ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి. క్షతగాత్రులెందరో పూర్తిగా తెలియదు. అందులో పనిచేయగలిగిన వారెందరో చెప్పలేం. అనుకున్నట్లుగా శాంతి ప్రణాళిక అమలైతే, ఇజ్రాయెల్ దానికి అడ్డంకులు కల్పించకుండా ఉంటే అసలు లెక్కలు తేలతాయి. అప్పుడే యుద్ధనేరాల, కిరాతకాల సంపూర్ణస్వరూపం బయటపడుతుంది. 1948 నుంచీ ఇప్పటివరకూ అరబ్బు దేశాలతో ఇజ్రాయెల్ పరోక్ష, ప్రత్యక్ష యుద్ధాలు చాలానే చేసింది. వాటిల్లో మరణించిన వారి సంఖ్యతో పోల్చితే గాజా మృతులే ఎక్కువ. 1948 యుద్ధంలో 10 నుంచి 15 వేల వరకూ అరబ్బులు చనిపోయారు. 1967 నాటి ఆరురోజుల యుద్ధంలో 15,000 మంది మరణించారు. 1973 నాటి యుద్ధంలో 8,000 నుంచి 18,500 వరకూ మరణాలు చోటుచేసుకున్నాయి. ఏ కోణం నుంచి చూసినా గాజా యుద్ధమంత దారుణమైంది మరొకటి లేదు. అందుకే ఈ యుద్ధంతో ఇజ్రాయెల్ ప్రతిష్ఠ ఎన్నడూ లేనంతగా దిగజారిపోయింది. సామాజిక మాధ్యమాల్లో గాజా బీభత్సాల దృశ్యాలు చూసిన వారి హృదయాలు విషాదంలో బరువెక్కాయి. యువతలో ఆగ్రహాలు వెల్లువెత్తాయి. విశ్వవిద్యాలయాల్లో నిరసన ప్రదర్శనలు హోరెత్తాయి. నిరసనలకు నిలయాలైన వర్సిటీలకు అందించే ఆర్థిక సహాయానికి కత్తెరవేసే చర్యలు అమెరికాలో మొదలయ్యాయి. వియత్నాం యుద్ధసమయంలో కూడా వర్సిటీల్లో నిరసనలు జరిగాయి. ఇప్పటిలా వాటిపై కత్తికట్టలేదు. భావస్వేచ్ఛకు వీలు ఇవ్వని ఛాందస జాతీయవాదం ఎక్కడైనా చెరుపే చేస్తుందనటానికి ఇంతకంటే నిదర్శనం లేదు.పాలస్తీనా ప్రజల సమస్య పరిష్కారం అయితేనే గాజా, వెస్ట్‌బ్యాంకులో ప్రశాంతత నెలకొంటుంది. అక్కడి ప్రజలకు ఆమోదంలేని ఏ ప్రణాళికా దీన్ని సాధించలేదు. హమాస్ లాంటి తీవ్రవాద సంస్థలు కూడా ఒక దేశంగా ఇజ్రాయెల్ అస్తిత్వాన్ని అంగీకరిస్తున్నాయి. అరబ్బు దేశాలు కూడా ఇజ్రాయెల్‌తో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్‌ను ఇంకా గుర్తించని దేశాలు కూడా తెరవెనుక మంతనాలు సాగిస్తున్నాయి. ఏ దృష్టితో చూసినా ఇజ్రాయెల్ అస్తిత్వానికి ఇప్పుడు ప్రమాదమే లేదు. సైనికంగా ఇజ్రాయెల్‌తో తలపడే దేశం కూడా మధ్యప్రాచ్యంలో లేదు. దుస్సాహసం చేసినా ఓటమినే చూడాల్సి వస్తుంది. అంతటి శక్తిని ఇజ్రాయెల్ సంపాదించుకుంది.ఇటువంటి పరిస్థితుల్లో ఇజ్రాయెల్ గతంలో కంటే భిన్నంగా ముందుకొచ్చి పాలస్తీనా సమస్యను పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలి. కానీ ఒకనాటి పాలస్తీనా ప్రాంతమంతా గ్రేటర్ ఇజ్రాయెల్‌కే చెందాలనీ దైవనిర్దేశం ప్రకారం అది జరిగితీరుతుందనే మత విశ్వాసాలు గల పార్టీలపై ఆధారపడి అధికారాన్ని నెట్టుకొస్తున్న ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అందుకు సిద్ధంగా లేరు. ఆయన నాయకత్వం వహిస్తున్న లికుడ్ పార్టీకీ కూడా పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఏర్పాటు కావటం ఇష్టంలేదు. పరిమిత అధికారాలతో కూడిన స్వయంపాలనను పాలస్తీనాకు ఇవ్వటానికి కూడా లికుడ్ పార్టీలో అతివాదులు అంగీకరించరు. వాదనలో సహేతుకత లేనప్పుడూ, ఏ విధంగానైనా ఐక్యరాజ్యసమితి తీర్మానాలను కాలరాయాలని అనుకున్నప్పుడూ అతివాదులకు మతమే ఆలంబనగా ఉంటుంది. బైబిల్‌లో ఇజ్రాయెల్ ప్రజలు, వారు నివసించే ప్రాంతాల ప్రస్తావన ఉంది కాబట్టి.. పాలస్తీనా వాసులందరూ వేరేచోట్లకు తరలివెళ్లాలనే వితండవాదననే అతివాదులు చేస్తారు.ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం 56 శాతం భూభాగం ఇజ్రాయెల్‌కూ 43 శాతం పాలస్తీనాకూ చెందాలి. ఒకశాతం జెరూసలెం ప్రాంతాన్ని అంతర్జాతీయ పర్యవేక్షణ కింద ఉంచాలి. రెండు దేశాల రాజధానులూ జెరూసలెంలోనే ఉండాలని ఐరాస తీర్మానంలో స్పష్టంగా ఉంది. ఐరాస ప్రణాళికను యూదులు ఆమోదించారు. అరబ్బు దేశాలు దాన్ని వ్యతిరేకించి యుద్ధానికి దిగాయి. బహుశా ఇది చారిత్రక తప్పిదమే కావచ్చు! యుద్ధంలో గెలిచిన ఇజ్రాయెల్ ఎక్కువ భూభాగాన్ని తన స్వాధీనంలోకి తెచ్చుకుంది. 56 శాతం భూమి 78 శాతమైంది. 1967 నాటి యుద్ధంతో మిగతా 22 శాతాన్నీ తన అధీనంలోకి తెచ్చుకుంది. గాజా, వెస్ట్‌బ్యాంకు ప్రాంతాలు అలా వచ్చినవే. ఈ రెండు ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ వైదొలగాలనీ ఐరాస తీర్మానాలు చేసినా అమెరికా,

# సౌరశక్తి ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం




భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ (MNRE) ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని టిజి రెడ్కో (TGREDCO) నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం సూర్యపేట జిల్లా కేంద్రములో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ, ఈ పథకం ద్వారా సొంత గృహం కలిగిన మరియు రూఫ్‌టాప్ స్థలం ఉన్న అన్ని గృహ వినియోగదారులు, అపార్ట్మెంట్లు, గ్రూప్ హౌసింగ్ సొసైటీలు ప్రభుత్వ రాయితీతో సౌర విద్యుత్‌ను ఉపయోగించుకోవచ్చని తెలిపారు.ఇకపోతే, ఈ పథకానికి తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు లభిస్తాయని, ఆసక్తి గల వారు www. pmsuryaghar.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.సూర్యపేట పట్టణంలోని వివిధ కేంద్రాలలో సౌరశక్తి ప్రాముఖ్యతను తెలియజేస్తూ బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు కూడా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజి రెడ్కో నల్లగొండ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా మేనేజర్: బి. సంతోష్ కుమార్ TGREDCO, నల్లగొండ జిల్లా?? Ph: 6304903923

# 21 నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభం

గుంటూరు సిటీ, అఅక్టోబరు 14 (సందేశం టైమ్స్):రాష్ట్రంలో ఈనెల 21 వ తేదీ నుంచి సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోలు ప్రారంభించనుంది. అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 30 కొనుగోలు కేంద్రాలు తెరవనున్నారు. పత్తి కొనుగోలు కోసం గతంలో మాదిరిగానే జిన్నింగ్ మిల్లులను సీసీఐ ఎంపిక చేయనుంది. జి న్నింగ్ మిల్లుల ఎంపికకు సంబంధించిన టెండర్ ప్రక్రియ ఈనెల 10నే ముగిసింది. అయితే బిడ్డింగ్‌లో పాల్గొన్న జిన్నింగ్ మిల్లులను సీసీఐ బృందం తనిఖీ చేసి, అక్కడ ఉన్న వసతులపై సంతృప్తి చెందిన తర్వాత ఎంపిక ప్రక్రియ ఆరంభం అవుతుంది.



ఒకటి, రెం డు రోజుల్లో సీసీఐ కేంద్రాలు ఎక్కడ ఏర్పాటు చేయబోతున్నారనేది అధికారికంగా ప్రకటించనున్నారు. కాగా, ఈ ఏడాది రైతుల నుంచి పత్తి కొనుగోలు చ్టేసందుకు రెండు యాప్‌లను సీసీఐ వినియోగించనుంది. సీసీఐ దేశవ్యాప్తంగా అందుబాటులో తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్‌ను రైతులు స్లాట్ బుక్ చేసుకునేందుకు వాడుకోవాలని సీసీఐ అధికారులు చెబుతున్నారు. అమ్మకం ప్రక్రియకు సంబంధించి రాష్ట్ర ప్రభు త్వం అభివృద్ధి చేసి న సీ ఎం యాప్ ను వినియోగించుకోవచ్చునని చెబుతున్నారు.

దూది బేల్ కు రూ. 1440

ఈ సీజన్‌లో జిన్నింగ్ మిల్లులకు సీసీఐ చెల్లించే (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ధరలను సోమవారం రాత్రి ఖరారు చేశారు. దూది బేల్‌కు రూ. 1440 చెల్లించేందుకు సీసీఐ సుముఖత వ్యక్తం చేయగా జిన్నింగ్ మిల్లుల యజమానులు అంగీకరించారు. వాస్తవానికి మన రాష్ట్రంలో సీసీఐ ఇస్తామన్న ధరలు గిట్టుబాటు కానప్పటికీ పత్తి రైతుల కోసం అంగీకారం తెలిపినట్లు జిన్నింగ్ మిల్లుల యజమానులు తెలిపారు.

# రైతుల పేర్లు వెబ్‌ల్యాండ్‌లో నమోదు కావడం లేదు

గుంటూరు, అక్టోబరు 14 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో వ్యవసాయ భూముల ఆస్తి హక్కుదారులు తమ పేర్లను, స్థిరాస్తులను వెబ్ ల్యాండ్‌లో నమోదు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ తెలిపారు. సోమవారం గుంటూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. వ్యవసాయ భూముల హక్కుదారులు తమ భూములను వారసత్వంగా రిజిస్ట్రేషన్ చేయాలన్నా, ఇతరులకు అమ్ముకున్నా/కోర్టుల ద్వారా రిజిస్ట్రేషన్ జరిగినా.. ప్రస్తుత యజమాని పేరుతో 1బీ, 10బీ అడంగల్‌లో, ప్రభుత్వ రికార్డుల్లో నమోదు కావడం లేదు. వీరి పేర్లు మ్యుటేషన్ ద్వారా ఆన్‌లైన్ వెబ్‌సైట్లో నమోదు కావాలంటే 'ఇతరులు' అన్న సూచిక దగ్గర యజమానుల పేర్లను వెబ్‌సైటు తీసుకోవట్లేదు. దీంతో వ్యవసాయ భూముల యజమానులు భూములు అమ్ముకోలేక, ఇతరులకు, తమ వారసులకు ఇవ్వలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ కారణంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు మందగించాయి. భూ యజమానులు కొన్ని నెలలుగా ఎమ్మార్వో, జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా.. ఇది సీసీఎల్‌ఏ



ప్రధాన కార్యాలయం చేయాల్సిన పని అని, స్థానిక రెవెన్యూ అధికారులు తప్పించుకుంటున్నారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.



# విపత్తు ప్రమాద తగ్గింపు ముఖ్యం

అమరావతి, అక్టోబరు 14 (సందేశం టైమ్స్): విపత్తుల ముందు ప్రమాద తగ్గింపు, నష్ట నివారణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. సోమవారం అంతర్జాతీయ విపత్తు ప్రమాద తగ్గింపు దినోత్సవం సందర్భంగా తాడేపల్లిలోని విపత్తుల నిర్వహణ సంస్థ(డీఎంఏ) కార్యాలయంలో యూనిసెఫ్ ఆధ్వర్యంలో 'ఏపీలో సంసిద్ధత, భాగస్వామ్యంతో సామర్థ్యంకల కమ్యూనిటీల నిర్మాణం' అనే అంశంపై వర్చువల్‌గా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ... 'విపత్తులను ఎదుర్కొనేందుకు సంసిద్ధత, అప్రమత్తత ముఖ్యం. విపత్తు ప్రమాదాలపై ముందుగా టెక్స్ట్ మెస్సేజ్‌లు, వాట్సాప్ మెస్సేజ్‌లు, మీడియా, సోషల్ మీడియా, అధికార యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నాం. క్షేత్రస్థాయిలో చివరి వ్యక్తి వరకు ఈ హెచ్చరికలు చేరేలా స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు కృషి చేయాలి. విపత్తు తర్వాత పునరుద్ధరణకు ఎక్కువ ఖర్చు చేయడం కన్నా.. ముందుగా ప్రమాద తగ్గింపునకు నిధులు కేటాయించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చు. జీవనోపాధిని కాపాడవచ్చు' అని పేర్కొన్నారు. వర్క్‌షాపలో విపత్తుల సంస్థ ఈడీ వెంకట దీపక్, యునిసెఫ్ ప్రతినిధులు మహేంద్ర, రాజారామ్, ప్రసాద్, ఎన్‌ఐడీఎం నుంచి బాలు, ఎస్‌డీఎంఏ నుంచి హరీశ్ నాయుడు, బస్వంత్‌రెడ్డి పాల్గొన్నారు.

# మినీ బస్సు బోల్తా పడి ట్రాన్స్‌కో ఉద్యోగి మృతి

పలమనేరు, అక్టోబరు 14 (సందేశం టైమ్స్):విజయవాడలో తలపెట్టిన విద్యుత్‌శాఖ ఉద్యోగుల ధర్నాకు పలమనేరు ప్రాంతం నుంచి మినీబస్సులో వెళ్తుండగా వేకువజామున ప్రకాశం జిల్లా టంగుటూరి మండలం వద్ద వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొంది. ఈ ప్రమాదంలో గంగవరం మండలం పత్తికొండ గ్రామానికి చెందిన జూనియర్ లైన్‌మన్ గ్రేడ్–2 సి.చరణ్‌కుమార్ మృతిచెందగా.. మరో ఆరుగురు ఉద్యోగులు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే 13 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. పోలీసులు, బాధితుల కథనం మేరకు.. ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని ఓ ఇంజనీరింగ్ కళాశాల వద్దకు చేరుకోగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో వాహనం అదుపుతప్పి కల్వర్టును ఢీకొని కాలువలో బోల్తా పడింది. గంగవరం మండలం పత్తికొండ గ్రామానికి చెందిన సి.చరణ్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందగా..లైన్ ఇన్‌స్పెక్టర్ సుహేల్,లైన్‌మన్ రామ్మోహన్, శ్రీనివాస



నాయక్,ప్రసాద్‌బాబు,జూనియర్ లైన్‌మన్ గ్రేడ్–2 బాలసుబ్రహ్మణ్యం, రాజేష్, దినేష్ తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు, ఒంగోలు టూటౌన్ సీఐ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది సహకారంతో బస్సు నుంచి గాయపడ్డ వారిని బయటకు తీశారు. 108 వాహనంలో ఒంగోలులోని ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు. మెరుగైన వైద్యం కోసం రామ్మోహన్, బాలసుబ్రహ్మణ్యం, రాజేషలను తిరుపతికి తరలించగా.. శ్రీనివాస నాయక్, ప్రసాద్‌బాబులను వేలూరు సీఎంసీకి తీసుకెళ్లారు. పలమనేరు ఏడీఈ జీవన్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి ఒంగోలుకు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించడంతో పాటు వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెబుతూ మెరుగైన చికిత్స కోసం వారు కోరిన ఆస్పత్రులకు పంపి చికిత్సలు అందిస్తున్నారు.

# తహసీల్దార్ నీ ఘన సన్మానం

## మంజీరా జిల్లా అధ్యక్షుడు పృథ్వి



(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14: వట్పల్లి మండల తహసీల్దార్‌ను మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు. మర్యాదపూర్వకంగా కలిసిన మంజీరా జిల్లా అధ్యక్షుడు పృథ్వి, ఆత్మ కమిటీ డైరెక్టర్ పెద్ద గొల్ల సాయిబాబా, యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మహిపాల్ రెడ్డి తహసీల్దార్‌కు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ "ప్రజలకు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సేవలందిస్తున్న తహసీల్దార్ సేవలు ప్రశంసనీయం. ప్రజల సమస్యలను దగ్గర నుంచి అడిగి తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న తహసీల్దార్‌ను సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నాం," అని తెలిపారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు, యువతపాల్గొన్నారు.

# డిసిసి బ్యాంకర్ల సమావేశం

## సూర్యాపేట జిల్లాలో వ్యవసాయ రుణాల్లో 32% వృద్ధి సాధన




(సందేశం టైమ్స్) సూర్యాపేట, 14 అక్టోబర్ 2025 202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి త్రైమాసిక డిసిసి బ్యాంకర్ల సమావేశం మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధ్యక్షత వహించగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట నాగ ప్రసాద్ కన్వీనర్‌గా వ్యవహరించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ నుండి జూన్ 2025 వరకు వ్యవసాయ రుణాల వార్షిక బడ్జెట్ ?3915.15 కోట్లు కాగా, బ్యాంకులు ?1138.49 కోట్లు విడుదల చేసి 29.08% వృద్ధి సాధించాయని తెలిపారు. దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలలో ?2979.48 కోట్ల లక్ష్యానికి గాను ?1097.63 కోట్లు అందించి 36.59% వృద్ధిని సాధించారని వివరించారు. అదే విధంగా, ప్రాధాన్యత రంగాల వార్షిక లక్ష్యం ?9723.13 కోట్లు కాగా, మొదటి త్రైమాసికంలో ?2871.33 కోట్లు అందించి 29.53% పురోగతిని చూపించారని తెలిపారు. మొత్తం వ్యవసాయ రుణాలలో ?6914.63 కోట్ల లక్ష్యానికి గాను ?2236.12 కోట్లు ప్రజలకు అందించి 32.34% వృద్ధి సాధించారని వివరించారు. ఇతర ప్రాధాన్యత రంగాలలో ?2196.61 కోట్ల వార్షిక బడ్జెట్ లక్ష్యానికి గాను ?971.95 కోట్లు విడుదలచేసి 44.25% వృద్ధి సాధించారని, మొత్తం జిల్లా ప్రణాళికలో ?11919.74 కోట్ల వార్షిక లక్ష్యానికి గాను ?3843.28 కోట్లు ప్రజలకు అందించి 32.24% పురోగతిని నమోదు చేశారని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో ఆర్బిఐ ఎల్డిఓ గోమతి, నాబార్డ్ జిల్లా మేనేజర్ రవీంద్ర నాయక్, డీఏవో శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి సీతారాం నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, శ్రీనివాస్ నరసింహారావు, అలాగే జిల్లాలోని రీజినల్ బ్యాంకు మేనేజర్లు తదితరులుపాల్గొన్నారు.

# ప్రజల భద్రతే ప్రాధాన్యం

## సూర్యాపేటలో పోలీసుల నాకాబంది



సూర్యాపేట, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్): జిల్లా ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ విస్తృత స్థాయిలో నాకాబంది కార్యక్రమం నిర్వహించింది. మొత్తం 23 ప్రవేశ, నిష్క్రమణ కేంద్రాలలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. జిల్లా పోలీస్ అధికారి ఎస్పి నరసింహం స్వయంగా పర్యవేక్షణ నిర్వహించారు. ఖమ్మం రోడ్, బీబీగూడెం వద్ద జరిగిన తనిఖీల్లో నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, సరైన పత్రాలు లేని వాహనాలు గుర్తించి చర్యలు తీసుకున్నారు. అలాగే అక్రమంగా పిడిఎస్ బియ్యం, గంజాయి, పశువులు, ఇసుక రవాణా జరగకుండా కట్టుదిట్టమైన నాకాబందిని కొనసాగిస్తున్నట్లు ఎస్పి నరసింహం తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి వాహనాన్ని పరిశీలించి జిల్లా శాంతి భద్రతను కాపాడే చర్యలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సూర్యాపేట జిల్లా కోదాడ :

## వ్యక్తి ఘోర హత్య కేసు నమోదు

కోదాడ, అక్టోబర్ 14 (సందేశం టైమ్స్) : కానాపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బొడ్డు వెంకటేష్ (మృతుడు) తన యజమానురాలి వద్ద పనిచేస్తూ సన్నిహితంగా ఉన్నారని అనుమానించిన గుడిబండ గ్రామానికి చెందిన కొండ గోపి పై ఘోర హత్యకేసు నమోదు చేయబడింది. నిందితుడు గోపి, నిన్న (13.10.2025) రాత్రి 8 గంటలకు కోదాడలోని అపార్ట్మెంట్ వద్ద మృతునితో గొడవపడి, "చావు చావు" అని పదేపదే తిట్టి, బెదిరించి మృతుని మొబైల్ ఫోన్ లాగేసి అక్కడి నుండి వెళ్లిపోయాడు. తర్వాత వెంకటేష్ తండ్రి వీరయ్య దరఖాస్తు మేరకు, మృతుడు తన సొంత ఇంటిలో రేకుల కింద ఉన్న ఐరన్ రాడ్‌తో చీర ఉరి వేసుకోవడం ద్వారా మరణించాడని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు కొండ గోపి పై హత్యా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘోర ఘటనకు సంబంధించి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఒడ్డుకు కొట్టుకు వచ్చిన

## గౌతమ్ మృతదేహం



చీరాల(బాపట్ల) :అక్టోబరు 14 (సందేశం టైమ్స్): వాడరేవు సముద్ర తీరంలో ఐదుగురు విద్యార్థులు గల్లంతవ్వగా ముగ్గురు మతి చెందిన విషయం తెలిసిందే. గల్లంతైన మరో ఇద్దరిలో పదవ తరగతి విద్యార్థి గౌతమ్ కృష్ణ ప్రసాద్ (15) మృతదేహం తీరానికి కొట్టుకువచ్చింది. గౌతమ్ మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. కాగా బీటెక్ విద్యార్థి షారోను మతదేహం కోసం రెవెన్యు, పోలీసులు అధికారులు తీరంలో గాలిస్తున్నారు. ఈ ఘటనపై స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదివారం అర్ధరాత్రి వాడరేవు వద్దకు చేరుకుని ప్రమాద ఘటనపై ఆరా తీశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# హింసను ప్రోత్సహిస్తోన్న బిజెపి




అనంతపురం ప్రతినిధి :అక్టోబరు 14 (సందేశం టైమ్స్): కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి హింసను ప్రోత్సహిస్తోందని సామాజికవేత్త తీస్తా సెతల్వాద్ ఆందోళన వ్యక్తం చేశారు. మూడు రోజులపాటు జరగనున్న ఐద్వా 16వ రాష్ట్ర మహాసభ సోమవారం అనంతపురం నగరంలోని ఎంకెఎం ఫంక్షన్ హాలు లక్ష్మిసెహగల్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. మహాసభ ప్రారంభానికి ముందు ఐద్వా పతాకాన్ని సీనియర్ నాయకులు ఒడ్డుపల్లి నాగమ్మ ఆవిష్కరించారు. రబీయాబి వేదికపై జరిగిన కార్యక్రమంలో మొదట అమరులైన 13 మంది ఐద్వా నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాప తీర్మానం అనంతరం కె.ప్రభావతి, సావిత్రి, కె.శ్రావణి, హైమావతి, ఎస్‌కె.మున్వర్ అధ్యక్షవర్గంగా మహాసభ ప్రారంభమైంది. ఆహ్వాన సంఘం అధ్యక్షులు పద్మజ ప్రారంభోపన్యాసం చేశారు. అనంతరం ముఖ్యఅతిథి తీస్తా సెతల్వాద్ ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా మితవాద ధోరణులు పెరుగుతున్నాయని, ఇవి ప్రజాస్వామానికి ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలోనూ ఇప్పుడు అధికారంలో ఉన్నది మితవాద ప్రభుత్వమేనని వివరించారు. స్వాతంత్రోద్యమంలో ఏ మాత్రమూ భాగస్వామి కాని వారు, జాతీయ పతాకాన్ని 2000 సంవత్సరం వరకు ఆమోదించని వారు ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నారన్నారు. మైనార్టీలకు వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొడుతున్నారని, హిందుత్వవాదాన్ని ప్రజల మెదళ్లలోజప్పించి మైనార్టీలు, దళితులు, క్రైస్తవులపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. గతంలో యాంటీ సిక్కుల ఘటన, మీరట్ ఘటన, గుజరాత్‌లో జరిగిన అల్లర్లను ఆమె ప్రస్తావించారు. అప్పట్లో అవి ఎప్పుడో జరిగాయి, 2014 నుంచి ఇటువంటి ఘటనలు నిరంతరాయంగా జరుగుతుండడంతో హింస సర్వసాధారణ అంశంగా చూసే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గో రక్షణ పేరుతోనూ, ఇతర పేర్లతోనూ రాజ్యమే వెనకుండి దాడులు చేయిస్తోందన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్.గవాయిపై జరిగిన దాడి దీనికి పరాకాష్ట అని పేర్కొన్నారు. చిన్న ఘటనలపైనే కేసులు పెట్టే ఢిల్లీ పోలీసులు ఈ ఘటనపై చూసీచూడనట్టు వ్యవహరించడం విచారకరమన్నారు. రోహిత్ వేముల తరహాలోనే ఇటీవల మధ్యప్రదేశ్‌లో సోమనాథ్ సూర్యవంశ్ మృతి చెందారని వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రధానమైన ఎన్నికల ప్రక్రియ కూడా ప్రహసనంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. 1975లో ఎమర్జెన్సీ తర్వాత తర్వాత ఎన్నికలు జరిగితే, ఆ సమయంలోనూ ఎవ్వరికీ ఎన్నికల సంఘంపై సందేహాలు కలగలేదని గుర్తు చేశారు. ఇప్పుడు ఎన్నికల సంఘంపై అనేక సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయని తెలిపారు. ఒక నివేదిక ప్రకారం గడిచిన ఎన్నికల్లో 79 స్థానాల్లో గెలుపోటముల్లో అవకతవకలు జరిగాయని చెబుతున్నారని వివరించారు. ఎన్నికలు సక్రమంగా జరిగి ఉంటే ప్రభుత్వం ఏర్పాటులో వేరే విధంగా ఉండేదన్నారు. ప్రస్తుతం బీహార్ ఎన్నికల్లో 65 లక్షల ఓట్లు తొలగించారని వివరించారు. ఇది రాబోయే రోజుల్లో ఇతర ప్రాంతాల్లోనూ విస్తరించే అవకాశముందని తెలిపారు. ఇటువంటి వాటికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామికవాదులు, పురోగామి శక్తులు మరింతగా బలపడాల్సిన అవసరముందన్నారు. మహాసభలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని సౌహార్ద్ర సందేశమిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల హక్కులను హరిస్తున్నాయని విమర్శించారు. మహిళా హక్కుల కోసం సాగే పోరాటంలో మహిళా సంఘాలన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జాతీయ అధ్యక్షులు శ్రీమతి టీచర్, కార్యదర్శి మరియం ధావలే, కోశాధికారి ఎస్.పుణ్యవతి, రాష్ట్ర అధ్యక్షులు ప్రభావతి, ప్రధాన కార్యదర్శి రమాదేవి తదితరులు పాల్గన్నారు.

# టాలెంట్ టెస్ట్‌ను అడ్డుకోవాలి :


## ఎస్ఎఫ్ఐ




అమరావతి బ్యూరో :అక్టోబరు 14 (సందేశం టైమ్స్): నారాయణ విద్యా సంస్థ ప్రవేశాల కోసం టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి నుంచి రూ.100 వసూలు చేసి గెలుపొందిన విద్యార్థికి రూ.కోటి ఇస్తామంటూ ప్రచారం చేయడాన్ని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామ్మోహనరావు, ప్రసన్నకుమార్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉన్న పి నారాయణ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలల్లో ప్రవేశాల కోసం ఈ విధమైన టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం సిగ్గు చేటన్నారు. పేద విద్యార్థుల పట్ల నారాయణ విద్యా సంస్థలకు నిజంగా ప్రేమ ఉంటే ఆ విద్యా సంస్థల్లో 10 శాతం సీట్లు ఉచితంగా పేదలకు కేటాయించి నిజాయతీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. నారాయణ విద్యా సంస్థల విషయంలో విద్యాశాఖ అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు.

# లోడు ఎంతయినా తట్టుకునేలా..

# 1000 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు



హైదరాబాద్ సిటీ: అక్టోబరు 14 (సందేశం టైమ్స్):విద్యుత్ వినియోగం ఎంత పెరిగినా తట్టుకునేలా గ్రేటర్‌లో కొత్తగా 1000 కేవీఏ(కిలో వోల్ట్స్ ఫర్ యాంప్స్) డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్‌పంపిణీ సంస్థ అందుబాటులోకి తెస్తోంది. ప్రమాదాల నివారణకు ఇన్‌బిల్ట్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటుతో పాటు స్విచ్‌గేర్లు ఒకే ప్రాంతంలో ఉండేలా డిస్కం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వీటి వల్ల ప్రమాదాలు కూడా తగ్గించుకునే అవకాశాలుంటాయని, ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి ఆయిల్ లీక్ వంటి సమస్యలు తలెత్తవని అధికారులు చెబుతున్నారు. వేసవి డిమాండ్ నాటికి గ్రేటర్ పరిధిలోని 10 సర్కిళ్లలో 20కి పైగా వెయ్యి కేవీఏ సామర్థ్యం కల్గిన డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ప్రస్తుతం గ్రేటర్‌లో 500 కేవీఏ సామర్థ్యం కల్గిన ట్రాన్స్‌ఫార్మర్లే పెద్దవి.

2,282 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు


గ్రేటర్‌లో రికార్డు స్థాయిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ నేపథ్యంలో 2026 జనవరి నాటికి 9 సర్కిళ్లలో 2,282 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ నిర్ణయించింది. బంజారాహిల్స్, హైదరాబాద్ సౌత్, సెంట్రల్, సికింద్రాబాద్, మేడ్చల్, హబ్సిగూడ, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, సైబర్‌సిటీ సర్కిళ్లలో 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు 130, 160 కేవీఏ- 1709, 315 కేవీఏ - 398, 500 కేవీఏ- 45 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచేలా సమ్మర్‌యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశారు. 9 సర్కిళ్లలో కొత్తగా 100 కేవీఏ సామర్థ్యం కల్గిన ట్రాన్స్‌ఫార్మర్లు 1080, 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు 108 ఏర్పాటు చేయనున్నారు.

%డిమాండ్ ఏ స్థాయిలో పెరిగినా..

గ్రేటర్ హైదరాబాద్‌లో ఏటా విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. దానికి తగ్గట్లు డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను మెరుగుపరుస్తున్నాం. ఓవర్‌లోడ్ అవుతున్న 500 కేవీఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలో 1000 కేవీఏ సామర్థ్యం గల వాటిని ఏర్పాటు చేస్తాం. విద్యుత్ డిమాండ్ ఏ స్థాయిలో పెరిగినా అంతరాయాలు తలెత్తకుండా, డీటీఆర్‌లపై ఓవర్‌లోడ్ పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం.

# బాబోయ్.. కిడ్నీ, క్యాన్సర్!

**రాష్ట్రంలో అత్యధికంగా నమోదవుతున్న కేసులివే**
**ఆ తర్వాత ఎముకలు, గుండె సంబంధిత జబ్బులు**
**రాష్ట్రవ్యాప్తంగా వైద్యశాఖ అధ్యయనం**
**2020-25లో ప్రైవేటు ఆస్పత్రుల్లో కేసుల విశ్లేషణ**
**ఎక్కువ కేసులున్న విభాగాల బలోపేతానికి చర్యలు!**



హైదరాబాద్, అక్టోబరు 14 (సందేశం టైమ్స్): రాష్ట్రవ్యాప్తంగా కిడ్నీ, క్యాన్సర్ కేసుల తీవ్రత పెరుగుతోంది. గత ఐదేళ్లలో రాష్ట్రంలో నమోదవుతున్న టాప్ 10 కేసుల్లో ఇవి 1, 2 స్థానాల్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఆరోగ్యశ్రీలో నమోదవుతున్న కేసుల ఆధారంగా చేసిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. రాష్ట్రంలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో 2020-25 మధ్య నమోదైన కేసుల సమాచారాన్ని వైద్య శాఖ విశ్లేషించింది. అందులో అత్యధికంగా నమోదయ్యే 10 కేసులను తీసుకోగా.. మొదటి స్థానంలో కిడ్నీ, రెండో స్థానంలో క్యాన్సర్ కేసులు ఉన్నాయి. ఆ తర్వాత వరసగా ఆర్థోపెడిక్, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, న్యూరోసైన్స్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఈఎన్‌టీ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలోని బోధనాస్పత్రుల్లో అత్యధికంగా అవసరమయ్యే సూపర్ స్పెషాలిటీ విభాగాలు ఇవేనని వైద్యశాఖ గుర్తించింది. 2020-25 మధ్య కాలంలో రాష్ట్రంలోని ప్రైవేట్ ఆస్పత్రుల నుంచి సేకరించిన సమాచారం ప్రకారం అత్యధికంగా 3,63,197 కిడ్నీ సంబంధిత కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానాల్లో ఆంకాలజీ 3,06,702బీ ఆర్థోపెడిక్ 1,91,852బీ కార్డియాలజీ 1,45,814 కేసులు ఉన్నాయి. దీంతో ఈ నాలుగు విభాగాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించనుంది. కేసులు ఎక్కువగా నమోదయ్యే విభాగాలను గుర్తించి, వాటిని బలోపేతం చేయడం వల్ల రోగులపై ఆర్థిక భారం తగ్గుతుంది. వీటితో పాటు జనరల్ మెడిసిన్ (73,697), ఆప్తమాలజీ (57,639), న్యూరో (40,667), జనరల్ సర్జరీ (31,214), పిడియాట్రిక్(28,924), గైనకాలజీ(9,517) విభాగాల్లోనూ ఎక్కువగా కేసులు నమోదవుతున్నందున, వీటిని కూడా బలోపేతం చేయాలని వైద్య శాఖ భావిస్తోంది.

ప్రత్యేక కార్యాచరణ ఇలా..

నెఫ్రాలజీ: కిడ్నీ వ్యాధిగ్రస్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి 25 కిలోమీటర్లకు ఒక డయాలసిస్ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. రాష్ట్రవ్యాప్తంగా వాటి సంఖ్యను పెంచనుంది. కిడ్నీ మార్పిడి సౌకర్యాలను జిల్లా ఆస్పత్రుల్లో ఏర్పాటుచేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

ఆంకాలజీ: గ్రామీణ స్థాయిలో క్యాన్సర్ నిర్ధారణ, చికిత్సలు అందించేందుకు చర్యలు తీసుకోనున్నారు. కీమో, రేడియో థెరపీ వంటి చికిత్సలను జిల్లా కేంద్రాల్లో అందుబాటులోకి తేవడం ద్వారా రోగులు హైదరాబాద్‌కు వెళ్లే భారాన్ని తగ్గించనున్నారు.

ఆర్థోపెడిక్: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. ఆత్మహత్యాయత్నం కేసులూ ఎక్కువ అవుతున్నాయి. అలాగే, ఎముకల వ్యాధుల బారిన పడేవారికి మెరుగైన చికిత్స అందించాల్సి వస్తోంది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 74ట్రామాకేర్ కేంద్రాలను ఏర్పాటు చేయనుంది.

కార్డియాలజీ: గుండె జబ్బుల నిర్ధారణ, చికిత్స కోసం జిల్లా ఆస్పత్రుల్లో క్యాథ్‌ల్యాబ్స్ వంటి అధునాతన సౌకర్యాలను ఏర్పాటు చేసే ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ విభాగాల బలోపేతం కోసం ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకునే రుణాన్ని వినియోగించనున్నట్లు వైద్యవర్గాలు పేర్కొన్నాయి.

సూపర్ స్పెషాలిటీ పీజీ సీట్ల పెంపు?

రాష్ట్రంలో ఎక్కువగా నమోదయ్యే కేసులేంటనేది తేలడంతో ఆ విభాగపు సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచాలని సర్కారు నిర్ణయించింది. ప్రస్తుతం తెలంగాణలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 165 సూపర్ స్పెషాలిటీ సీట్లు ఉండగా, ప్రైవేటులో 38 మాత్రమే ఉన్నాయి. దీంతో సర్కారీ కళాశాలల్లో సూపర్ స్పెషాలిటీ సీట్ల పెంపు కోసం జాతీయ వైద్య కమిషన్‌కు లేఖ రాయాలని సర్కారు భావిస్తోంది. ముఖ్యంగా జిల్లాల్లోని బోధనాస్పత్రుల్లో ఈ సీట్ల సంఖ్యను పెంచే దిశగా ప్రయత్నిస్తోంది. దీంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి వస్తుందని భావిస్తోంది. మెడికోలకు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ పీజీ సీట్లు ప్రస్తుతం మనదగ్గర 8 ఉన్నాయి. వాటిని కూడా పెంచే దిశగా సర్కారు చర్యలు తీసుకుంటోంది. అవి పెరిగితే ఆస్పత్రి పాలనా బాధ్యతలను అడ్మినిస్ట్రేషన్ పీజీ చేసిన మెడికోలకు అప్పగించవచ్చని యోచిస్తోంది.

# వేరుశనగ రైతులకు ఉచిత విత్తనాలు



హైదరాబాద్, అక్టోబరు 14 (సందేశం టైమ్స్): వేరుశనగ రైతులకు అధిక దిగుబడినిచ్చే వంగడాల పంపిణీపై ప్రభుత్వం దృష్టిసారించింది. వంద శాతం సబ్సిడీతో రైతులకు పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఈ పథకం అమలుకు రాష్ట్రంలో 8 జిల్లాలను ఎంపిక చేయగా... మంగళవారం నిర్వహించే 'రైతునేస్తం' కార్యక్రమంలో విత్తనాల పంపిణీకి శ్రీకారం చుట్టనుంది. 45 వేల ఎకరాలకు సరిపడా 38 వేల క్వింటాళ్ల మేర లేపాక్షి, గిర్నార్-5, జీజేజీ- 32 వేరుశనగ వంగడాలను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసింది. అయితే, రైతులను ఎంపిక చేసే బాధ్యత రైతు ఉత్పత్తిదారుల సంఘాల (ఎఫ్‌పీవో)కు అప్పగించింది. జాతీయ తినదగిన నూనె గింజల అభివృద్ధి మిషన్ (నేషనల్ మిషన్ ఆన్ ఇడబుల్ ఆయిల్స్) పథకాన్ని... కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని అమలుచేస్తున్న విషయం విదితమే. పామాయిల్, వేరుశనగ, నువ్వులు, సోయాబీన్, పొద్దుతిరుగుడు, ఆవాలు... తదితర తినదగిన నూనె గింజల ఉత్పత్తి పెంచేందుకు కృషిచేస్తోంది. అయితే ఈ నూనె గింజల్లో కూడా... అధిక దిగుబడినిచ్చే వంగడాలను ప్రభుత్వం ఎంచుకొంది. కాగా ఈ పథకంలో పంపిణీచేసే వేరుశనగ విత్తనాల్లో... సంప్రదాయ విత్తనాలు కాకుండా ఇటీవలే ఉత్పత్తిచేసిన వెరైటీలను ఎంపికచేశారు. ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఉత్పత్తి చేసిన 'గిర్నార్- 5', ఏపీలోని అనంతపురం జిల్లాలో 'డ్రైలాండ్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్' (డార్స్) శాస్త్రవేత్తలు ఉత్పత్తి చేసిన 'కదిరి లేపాక్షి', గుజరాత్‌లోని జునాగడ్ వ్యవసాయ వర్సిటీ ఉత్పత్తి చేసిన జీజేజీ- 32 విత్తనాలను... రైతులకు సరఫరా చేయాలని నిర్ణయించారు.

# ఇద్దరు కవల పిల్లలను చంపి

# తల్లి ఆత్మహత్య



తెలంగాణ :అక్టోబరు 14 (సందేశం టైమ్స్): హైదరాబాద్‌లోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ తల్లి, తన ఇద్దరు కవల పిల్లలను అత్యంత దారుణంగా హతమార్చి, ఆ తర్వాత తాను కూడా భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ హృదయ విదారక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం బాలానగర్‌లోని పద్మారావు నగర్ ఫేజ్-1లో చల్లారి అనిల్ కుమార్, సాయిలక్ష్మి (27) దంపతులు నివాసం ఉంటున్నారు. వీరికి రెండేళ్ల వయసున్న కవల పిల్లలు చేతన్ కార్తికేయ, లాస్యత వల్లి ఉన్నారు. కొంతకాలంగా దంపతుల మధ్య కుటుంబ కలహాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన సాయిలక్ష్మి, తన ఇద్దరు పిల్లలను చంపివేసింది. అనంతరం తాను నివసిస్తున్న భవనం పైకి ఎక్కి కిందకు దూకి ప్రాణాలు విడిచింది. పెద్ద శబ్దం రావడంతో గమనించిన స్థానికులు, రక్తపు మడుగులో పడి ఉన్న సాయిలక్ష్మిని చూసి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఇంట్లో విగతజీవులుగా పడి ఉన్న చిన్నారులను చూసి చలించిపోయారు. కుటుంబ వివాదాలే ఈ దారుణానికి కారణమై ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎన్‌వోసీలు లేని చోటికి

# ఆ ఇంజనీర్ల బదిలీ!




హైదరాబాద్, అక్టోబరు 14 (సందేశం టైమ్స్): భవన నిర్మాణాలకు నిరభ్యంతర పత్రాలు (ఎన్‌వోసీ) ఇచ్చేందుకు భారీగా వసూలు చేస్తున్నారన్న అభియోగాలు ఎదుర్కొంటున్న ఇంజనీర్లపై ప్రభుత్వం బదిలీ వేటుకు సిద్ధమైంది. హైదరాబాద్ సీఈ పరిధిలో 60 మంది దాకా అసిస్టెంట్ ఇంజనీర్లు(ఏఈ)/అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ)ల నుంచి సూపరింటెండెంట్ ఇంజనీర్ల(ఎసఈ) వరకు బదిలీ చేసే ఫైలు ప్రభుత్వానికి చేరింది. తొలిదశలో రెండేళ్లు అంతకు మించి పనిచేస్తున్నవారిని బదిలీ చేసి, మలి దశలో అవినీతి ఆరోపణలు ఉన్నవారిని బదిలీ చేయనున్నారు. వీరిని అసలు ఎన్‌వోసీలు జారీ చేయని కామారెడ్డి, సూర్యాపేట ప్రాదేశిక సీఈ ప్రాంతాల్లో పోస్టింగ్ ఇవ్వనున్నారు. ఈమేరకు మంగళవారం బదిలీ ఉత్తర్వులు వెలువడే అవకాశాలున్నాయి.

ఆ ఇద్దరు సీఈల పొడిగింపునకు ఆర్థిక శాఖ నో నీటి పారుదలశాఖలో పదవీ విరమణ చేసిన ఇద్దరు చీఫ్ ఇంజనీర్ల(సీఈ) సర్వీసు పొడిగింపు ప్రతిపాదనల ఫైలును ఆర్థిక శాఖ తిరస్కరించింది. కొత్తగూడెం సీఈగా పనిచేసిన ఎ.శ్రీనివాసరెడ్డి, గజ్వేల్ సీఈగా పనిచేసిన శ్రీనివాస్ ఫైలును ప్రభుత్వం ఆర్థిక శాఖ పరిశీలనకు పంపింది. పదవీ విరమణ చేసిన వారిని కొనసాగించడానికి మార్గదర్శకాలు లేనందున పొడిగింపుపై నిర్ణయం తీసుకోలేమంటూ సోమవారం ఫైలును తిప్పిపంపింది. దాంతో ఈ ఫైలును సీఎం కార్యాలయానికి పంపాలా? పక్కనపెట్టాలా? అన్న దానిపై ఉన్నతస్థాయి ఆదేశాల ఆధారంగా నీటిపారుదలశాఖ నిర్ణయం తీసుకోనుంది.

# తల్లికి బుక్కెడు బువ్వ పెట్టని

# కుమారుడు!



గద్వాల క్రైం, అక్టోబరు 14 (సందేశం టైమ్స్): పెద్ద కుమారుడు తన వాటా ఆస్తిని తీసుకొని బుక్క బువ్వ కూడా పెట్టడం లేదంటూ జోగుళాంబ గద్వాల జిల్లా వీవర్స్‌కాలనీకి చెందిన శంకరమ్మ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. శంకరమ్మ భర్త 18 సంవత్సరాల క్రితం మృతి చెందగా, ఆస్తిని పెద్దమనుషుల సమక్షంలో పెద్ద కుమారుడు రాములు, చిన్న కుమారుడు వెంకటేష్, కుమార్తెకు పంచారు. ప్రతీనెల తల్లికి ఇద్దరు కుమారులు రూ. 10వేల చొప్పున, కుమార్తె రూ. 2వేలు ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. నాటి నుంచి శంకరమ్మ చిన్నకుమారుడు వెంకటేష్ దగ్గరే ఉంటున్నారు. పెద్ద కుమారుడు రాములు, కోడలు రాజేశ్వరి ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే అయినా, కనీసం వైద్య ఖర్చులకు కూడా డబ్బు ఇవ్వడం లేదని శంకరమ్మ ఆరోపించారు. తాను ఇచ్చిన ఆస్తిని తిరిగి తనకు వచ్చేలా చూడాలని, తనను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్‌ను ఆమె కోరారు.



# క్రీడావార్తలు



## వైభవ్ మరో చరిత్ర



పట్నా: బాల బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ బిహార్ రంజీ జట్టు వైస్ కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. బుధవారం మొదలయ్యే ఈ రంజీట్రోఫీ సీజన్‌లో తొలి రెండు మ్యాచ్‌లకు 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నట్టు బిహార్ క్రికెట్ సంఘం సోమవారం ప్రకటించింది. దాంతో రంజీట్రోఫీ చరిత్రలో అతి చిన్న వయస్సులో వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్న క్రికెటర్‌గా వైభవ్ చరిత్ర సృష్టించనున్నాడు. వైభవ్ గత సీజన్‌లో 13 ఏళ్లప్పుడు రాజస్థాన్ తరపున ఐపీఎల్ అరంగేట్రం చేసి రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. సకీబుల్ గనీని బిహార్ కెప్టెన్‌గా ఎంపిక చేశారు.

## మోహిత్ వెంకట్రామ్ పసిడి ధమాకా

జాతీయు జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిపలో తెలుగు క్రీడాకారులు పతకాల మోత మోగించారు. భువనేశ్వర్‌లో సోమవారం జరిగిన అండర్-20 విభాగం 3వేల మీటర్ల రేసులో మోహిత్ చౌధురి (నాగర్ కర్నూల్) స్వర్ణం నెగ్గాడు. 800 మీటర్ల పరుగులో మోగిలి వెంకట్రామ్ రెడ్డి (కర్నూలు) పసిడి పతకం సొంతం చేసుకున్నాడు. ఇద్దరికీ ఇది ఈ టోర్నీలో రెండో స్వర్ణం కావడం విశేషం. అండర్-18 హెప్టాథ్లాన్‌లో ఖమ్మం అథ్లెట్ బడ్డి వైశాలి రజతంతో మెరిసింది.




## జోష్నకు జపాన్ టైటిల్



న్యూఢిల్లీ: భారత వెటరన్ స్క్వాష్ ప్లేయర్ జోష్న చిన్నప్ప పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత సింగిల్స్ టైటిల్ నెగ్గింది. సోమవారం జరిగిన జపాన్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో 39 ఏళ్ల జోష్న 11-5, 11-9, 6-11, 11-8తో మూడో సీడ్ హయా అలీ (ఈజిప్టు)ను చిత్తు చేసి విజేతగా నిలిచింది. జోష్న చివరిగా 2015లో ప్రొఫెషనల్ స్క్వాష్ అసోసియేషన్ సింగిల్స్ టైటిల్ గెలిచింది.

## గ్రౌండ్‌లో కుప్పకూలిన రాహుల్.. ఏం జరిగిందంటే!




వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్ట్‌లో భారత స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ మైదానంలో అల్లాడిపోయాడు. కరేబియన్ పేసర్ జైడన్ సీల్స్ వేసిన బంతి రాహుల్‌కు ప్రైవేట్ పార్ట్ లో తగిలింది. దాంతో అతడు గ్రౌండ్ లోనే కుప్పకూలి నొప్పితో విలవిలలాడు. నొప్పికి తట్టుకోలేక మైదానంలో అటుఇటు తిరుగుతూ సతమతమయ్యాడు.రాహుల్ పరిస్థితిని చూసి టీమిండియా ఫిజియో గ్రౌండ్ లోకి పరుగెత్తుకొచ్చాడు. ఫిజియోను కూడా పట్టించుకోలేనంత దారుణ స్థితిలో రాహుల్ ఉన్నాడు. ఎట్టకేలకు ఫిజియోల సాయంతో ప్రథమ చికిత్స తీసుకొని తిరిగి బ్యాటింగ్ కొనసాగించాడు. ఈ ఘటనతో మ్యాచ్‌కు కాసేపు బ్రేక్ పడింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.టీమిండియా 121 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ దిగింది. రెండో ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. గంటకు 140ం కేఎంపీహెచ్ వేగంతో జైడన్ సీల్స్( బంతిని సంధించగా రాహుల్.. డిఫెండ్ చేసే ప్రయత్నం చేశాడు. మూడో ఓవర్ తొలి బంతిని ఆపిన రాహుల్.. రెండో బంతిని స్క్వేర్ లెగ్ దిశగా బౌండరీ తరలించాడు. కానీ మూడో బంతిని సీల్స్ లెంగ్త్‌లో వేయగా.. రాహుల్ డిఫెన్స్ చేయబోయాడు. కానీ బ్యాట్ మిస్సైన బంతి నేరుగా రాహుల్ ప్రైవేట్ పార్ట్ భాగంలో బలంగా తాకింది. దాంతో రాహుల్ నొప్పితో అల్లాడిపోయాడు.మరోవైపు టెస్ట్‌లో టీమిండియా విజయం ముంగిట నిలిచింది. టీమిండియా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో వికెట్ నష్టానికి 63 పరుగులు చేసింది. విజయానికి మరో 58 పరుగుల దూరంలో నిలిచింది. క్రీజులో కేఎల్ రాహుల్(25 లి)తో పాటు సాయి సుదర్శన్(30 లి) ఉన్నాడు. దూకుడుగా ఆడే క్రమంలో వారికన్ బౌలింగ్‌లో యశస్వి జైస్వాల్(8)(%ఖంష్ఘుంజఱ ఙుఅంఘుశ్రీ%) క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. కేఎల్ రాహుల్ కు సంబంధించిన ఈ ఘటనపై నెటిజన్లు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. జాగ్రత్త గురు.. లేకుంటే లైఫ్ మారిపోతుందంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## విండీస్‌పై రెండో టెస్టులోనూ భారత్ ఘన విజయం.. సిరీస్ క్లీన్ స్వీప్




ఇంటర్నెట్ డెస్క్: వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. నేడు రెండో టెస్టులో ఘన విజయం సాధించడంతో సిరీస్ భారత్ సొంతమైంది. రెండో టెస్టులో ఆఖరి రోజున ఆటను 63/1 స్కోరుతో ప్రారంభించిన భారత్ ఆ తరువాత మరో రెండు వికెట్ల నష్టానికి 121 లక్ష్యాన్ని పూర్తి చేసి సునాయాస విజయం అందుకుంది. కేఎల్ రాహుల్ (ఓవర్ నైట్ స్కోరు 25) 58 పరుగులు సాధించి అర్ధశతకంతో మెరిశాడు. 30 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో బరిలోకి దిగిన సాయి సుదర్శన్ 39 పరుగులు చేశాడు. విండీస్ బౌలర్ రోస్టన్ ఛేజ్ 2 వికెట్లు తీయగా, జోమెల్ వారికన్ ఒక వికెట్ తీశాడు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా ప్లేయర్లు అదరగొట్టడంతో భారత్ 518/8 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభమన్ గిల్ (129), యశస్వి (175), ధ్రువ్ జురెల్ అద్భుత ఆటతీరుతో జట్టు విజయానికి బాటలు వేశారు. ఇక బౌలింగ్‌లోనూ భారత్ సత్తా చాటడంతో విండీస్ 248 పరుగులకే కుప్ప కూలి ఫాలో ఆన్ ఆడింది. కుల్‌దీప్ యాదవ్ 5 వికెట్లు తీయగా, జడేజా 3 వికెట్లు తీసి జట్టుకు కీలకంగా నిలిచారు. తమ ఇన్నింగ్స్‌లో ఈసారి అద్భుత పోరాట పటిమనను కనబరిచిన విండీస్ ప్లేయర్లు క్రికెట్ అభిమానులను మెప్పించగలిగారు. కాంప్‌బెల్(115), షై హోప్ (103), జస్టిన్ గ్రీవ్స్ (50), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) రాణించారు. అయ్యితే, 390 పరుగులకు ఆలౌట్ అయిన విండీస్ చివరకు రెండో టెస్టును చేజార్చుకుంది.

## ఇక లాంఛనమే విజయానికి 58 పరుగుల దూరంలో గిల్ సేన






న్యూఢిల్లీ: వెస్టిండీసతో రెండు టెస్టుల సిరీసను టీమిండియా క్లీన్‌స్వీప చేయడం ఇక లాంఛనమే. కానీ రెండో టెస్టులో విండీస్ బ్యాటర్ల పట్టువదలని పోరాటంతో సిరీసలో తొలిసారిగా ఆట ఐదో రోజుకు చేరడం గమనార్హం. అటు 121 పరుగుల లక్ష్య ఛేదనకు సోమవారం చివరి సెషన్‌లో బరిలోకి దిగిన భారత్ ఆట ముగిసేసరికి రెండో ఇన్నింగ్స్‌లో 63/1 స్కోరుతో ఉంది. క్రీజులో సాయి సుదర్శన్ (30), రాహుల్ (25) ఉన్నారు. ఇక, విజయానికి భారత్ కేవలం 58 పరుగుల దూరంలో ఉంది. దీంతో మంగళవారం తొలి సెషన్‌లోనే మ్యాచ్ ముగిసే చాన్సుంది. యశస్వీ జైస్వాల్ (8) రెండో ఓవర్‌లోనే వెనుదిరిగాడు. అయితే అంతకుముందు విండీస్ తమ ఫాలోఆన్‌లో అంచనాలకు మించి చివరి వికెట్ వరకు పోరాడింది. క్యాంప్‌బెల్ (115) కెరీర్‌లో తొలి శతకం నమోదు చేయగా.. అటు షాయ్ హోప్ (103) ఎనిమిదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత టెస్టుల్లో సెంచరీని అందుకోవడం విశేషం. వీరిద్దరి ఆటతీరుతో విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులకు ఆలౌటైంది. గ్రీవ్స్ (50 నాటౌట్), చేజ్ (40), సీల్స్ (32) రాణించి విండీసకు 120 పరుగుల ఆధిక్యాన్ని అందించారు. బుమ్రా, కుల్దీప్ చెరో 3.. సిరాజ్ 2 వికెట్లు తీశారు.

శతకాల మోత: ఓవర్‌నైట్ స్కోరు 173/2తో నాలుగో రోజు ఆరంభించిన విండీసను వీలైనంత త్వరగా ఆలౌట్ చేద్దామనుకున్న భారత బౌలర్లకు అవకాశం దక్కలేదు. ఈ సెషనల్‌లో ఒక వికెట్‌ను మాత్రమే తీయగలిగారు. తొలి గంట ఆటలో క్యాంప్‌బెల్, హోప్ ఇబ్బంది లేకుండా ఆడారు. స్పిన్నర్లు కూడా బంతిని టర్న్ చేయలేకపోయారు. ఓ సిక్సర్‌తో క్యాంప్‌బెల్ సెంచరీని అందుకున్నాడు. చివరకు మూడో వికెట్‌కు 177 పరుగుల భారీ భాగస్వామ్యం అందాక క్యాంప్‌బెల్‌ను జడేజా అవుట్ చేశాడు. ఆ తర్వాత చేజ్ కూడా దీటుగా ఆడాడు. లంచ్ బ్రేక్ అనంతరం హోప్ కూడా సెంచరీ పూర్తి చేశాడు. ఆ వెంటనే సిరాజ్ రెండో కొత్త బంతితో అతడిని బౌల్డ్ చేయగా..కుల్దీప్ ఒకే ఓవర్‌లో చేజ్, పియర్ (0)లను అవుట్ చేశాడు. టెయిలెండర్లను బుమ్రా దెబ్బతీసినప్పటికీ.. ఆఖరి వికెట్‌కు గ్రీవ్స్, సీల్స్ మాత్రం పట్టు వీడలేదు. 311 రన్స్‌కే 9 వికెట్లు కోల్పోయిన దశలో.. ఈ ఇద్దరూ క్రీజులో పాతుకుపోయి 361/9 స్కోరుతో మ్యాచ్‌ను ఆఖరి సెషన్‌కు తీసుకెళ్లారు. మరో 29 పరుగులు జోడించాక సీల్స్‌ను బుమ్రా అవుట్ చేయడంతో పదో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యం ముగిసినట్టయ్యింది. వీరి పోరాటం లేకపోయుంటే మ్యాచ్ సోమవారమే ముగిసేది.

స్కోరుబోర్డుజి

భారత్ తొలి ఇన్నింగ్స్: 518/5 డిక్లేర్‌బీ వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: 248 ఆలౌట్‌బీ

వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: క్యాంప్‌బెల్ (ఎల్బీ) జడేజా 115, చందర్‌పాల్ (సి) గిల్ (బి) సిరాజ్ 10, అథనజె (బి) సుందర్ 7, హోప్ (బి) సిరాజ్ 103, చేజ్ (సి సబ్) దేవ్‌దత్ (బి) కుల్దీప్ 40, ఇమ్లాచ్ (ఎల్బీ) కుల్దీప్ 12, గ్రీవ్స్ (నాటౌట్) 50, పియర్ (సి) నితీశ్ (బి) కుల్దీప్ 0, వారికన్ (బి) బుమ్రా 3, ఫిలిప్ (సి) జురెల్ (బి) బుమ్రా 2, సీల్స్ (సి) సుందర్ (బి) బుమ్రా 32బీ ఎక్స్‌ట్రాలు: 16బీ మొత్తం: 118.5 ఓవర్లలో 390 ఆలౌట్. వికెట్ల పతనం: 1-17, 2-35, 3-212, 4-271, 5-293, 6-298, 7-298, 8-307, 9-311, 10-390. బౌలింగ్: సిరాజ్ 15-3-43-2, జడేజా 33-10-102-1, సుందర్ 23-3-80-1, కుల్దీప్ 29-4-104-3, బుమ్రా 17.5-5-44-3, జైస్వాల్ 1-0-3-0.

భారత్ రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (సి) ఫిలిప్ (బి) వారికన్ 8, రాహుల్ (బ్యాటింగ్) 25, సాయి సుదర్శన్ (బ్యాటింగ్) 30బీ

## సఫారీల ఉత్కంఠ విజయం

మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో దక్షిణాఫ్రికా మరో అద్భుత విజయాన్నందుకుంది. సోమవారం బంగ్లాదేశ్‌తో ఆఖరి ఓవర్ వరకు ఆసక్తికరంగా జరిగిన ఈ మ్యాచ్‌లో సఫారీలు 3 వికెట్ల తేడాతో గట్టెక్కారు. ముందుగా బంగ్లాదేశ్ 50 ఓవర్లలో 232/6 స్కోరు సాధించింది. షోర్ణ అక్తర్ (51 నాటౌట్), షర్మీన్ అక్తర్ (50), నిగర్ సుల్తానా (32), ఫర్జానా (30) రాణించారు. ఎంలబాకు రెండు వికెట్లు దక్కాయి. ఛేదనలో దక్షిణాఫ్రికా 49.3 ఓవర్లలో 235/7 స్కోరు చేసి నెగ్గింది. 78 రన్స్‌కే ఐదు వికెట్లు కోల్పోయిన దశలో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' ట్రియోన్ (62), కాప్ (56) 85 పరుగుల భాగస్వామ్యంతో ఆదుకునే ప్రయత్నం చేశారు. అయితే చివర్లో బౌలర్ల కట్టడితో ఉత్కంఠ పెరిగింది. 8 బంతుల్లో 9 రన్స్ కావాల్సిన వేళ జోరు మీదున్న నదినె డిక్లెర్క్ (37 నాటౌట్) సులువైన క్యాచ్‌ను షోర్ణ వదిలేయడం బంగ్లాను దెబ్బతీసింది. ఇక ఆఖరి ఓవర్‌లో తనే 4,6తో గెలుపునకు కావాల్సిన 8 రన్స్‌ను సాధించి మూడు బంతులుండగానే మ్యాచ్‌ను ముగించింది. నహీదాకు 2 వికెట్లు లభించాయి. భారత్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ డిక్లెర్క్ ఆఖరిదాకా నిలిచి విజయాన్నందించిన విషయం తెలిసిందే.బంగ్లాదేశ్: 50 ఓవర్లలో 232/6 (షోర్ణ అక్తర్ 51 నాటౌట్, షర్మీన్ అక్తర్ 50బీ ఎంలబా 2/42). దక్షిణాఫ్రికా: 49.3 ఓవర్లలో 235/7 (ట్రియోన్ 62, కాప్ 56, డిక్లెర్క్ 37 నాటౌట్‌బీ నహీదా 2/44).



# బిజినెస్



## భారీగా పెరిగిన బంగారం ధరలు! రూ.1.28 లక్షల మార్కు దాటిన వైనం



ఇంటర్నెట్ డెస్క్: అంతా ఊహించినట్టుగానే మంగళవారం దేశంలో బంగారం ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రికార్డు స్థాయిలో రూ.1.28 లక్షలకు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా దాదాపు 3 వేల మేర పెరిగి రూ. 1,17,950కు చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లల్లో కూడా బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. ఔన్స్ పసిడి ధర రికార్డు స్థాయిలో 4,162 డాలర్లకు చేరుకుంది. వడ్డీ రేట్లలో అమెరికా ఫెడ్ రిజర్వ్ కోత పెడుతుందన్న అంచనాలు, భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, పసిడికి డిమాండ్‌ను పెంచాయి. గోల్డ్ ఆధారిత ఈటీఎఫ్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెరగడం కూడా ఓ కారణమని విశ్లేషకులు చెబుతున్నారు%బంగారం ధరల పెరుగుదలకు అమెరికా, చైనా వాణిజ్య ప్రతిష్టంభన కొంత కారణమైనప్పటికీ ఫెడ్ వడ్డీ రోట్లలో కోత తప్పదన్న అంచనాల బంగారాన్ని మదుపర్లకు మరింత ఆకర్షణీయంగా మార్చాయి. లేబర్ మార్కెట్‌లో సమస్యల కారణంగా వడ్డీ రేటులో ఫెడరల్ రిజర్వ్ కోత పెడుతుందన్న అంచనాలు బలంగా ఉన్నాయి. ఇక భారత్‌లో పండుగ సీజన్, రూపాయి విలువలో హెచ్చుతగ్గులు వంటివన్నీ బంగారానికి డిమాండ్‌ను అంతకంతకూ పెంచుతున్నాయి. ఇటు రిటైల్ ఇన్వెస్టర్లు, అటు వ్యవస్థాగత మదుపర్ల నుంచి కూడా డిమాండ్ ఎక్కువ కావడం ర్యాలీకి కారణమని నిపుణులు చెబుతున్నారు మరికొన్ని రోజుల పాటు ధరల పెరుగుదల కొనసాగే అవకాశం ఉందనేది నిపుణుల అంచనా. ఈటీఎఫ్‌లల్లోకి పెట్టుబుడులు, కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోళు కొనసాగుతున్నంత కాలం బంగారం ధరల మరింత పెరిగే ఛాన్స్ ఉంది. పశ్చిమాసియాలో ఉద్రికత్తలు సద్దుమణిగినా ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తూ బంగారం వైపే మొగ్గు చూపుతున్నారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా అంచనా ప్రకారం, అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 2026 నాటికి 5 వేల డాలర్ల మార్కు దాటే అవకాశం ఉంది. వచ్చే ఏడాది నాటికి ఔన్స్ బంగారం ధర 4,488 డాలర్లకు చేరొచ్చని స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు అంచనా వేసింది.

## దేవుడా.. చుక్కలనంటుతున్న పసిడి ధరలు

ఇంటర్నెట్ డెస్క్: అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు బంగారం, వెండి ధరలను పరుగులు పెట్టేలా చేస్తున్నాయి. ధరలు ఆల్ టైమ్ గరిష్ఠ స్థాయిలను అందుకుంటున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 6.30 గంటలకు 24 క్యారెట్ 10 బంగారం ధర రూ.1,25,410గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,14,960, 18 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.94,060కి చేరుకున్నాయి. వెండి ధరల్లో కూడా ఇదే దూకుడు కనిపిస్తోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,85,100కి చేరుకుంది%ఇక అంతర్జాతీయంగా కూడా బంగారం ధరల అసాధారణ స్థాయిలో పెరుగుతున్నాయి. సోమవారం తొలిసారిగా 4100 డాలర్ల మార్కును దాటింది. ప్రస్తుత దేశీ, అంతర్జాతీయ మార్కెట్లలో ఈ ర్యాలీకి పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.




2022 నుంచి కొనసాగుతున్న యుద్ధాలు, అమెరికా, చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, ఇజ్రాయెల్-హమాస్ పోరు వంటివన్నీ మదుపర్లకు మార్కెట్‌లపై నమ్మకం తగ్గించాయి. భద్రమైన పెట్టుబడిగా పేరొందిన బంగారం వైపు మళ్లేలా చేస్తున్నాయి. అమెరికా డాలర్ అంతకంతకూ బలహీనపడటం కూడా బంగారానికి డిమాండ్ పెంచింది. 2025లో ఇప్పటివరకూ డాలర్ విలువ 10 శాతం పతనం కావడంతో జనాలు బంగారం, వెండి ఇతర విలువైన లోహాల వైపు మళ్లుతుండటంతో ధరలకు రెక్కలు వచ్చాయి.

## రూ. వందల్లో చెలిస్తే.. రూ. లక్షల్లో ప్రయోజనాలు.. జాక్ పాట్




ఇటీవల కాలంలో అత్యధిక శాతం మంది హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుకునేందుకు మొగ్గు చూపుతున్నారు. అయితే ఇటీవల వరకు దీనిపై జీఎస్టీ సైతం చెల్లించాల్సి వచ్చేది. కానీ కేంద్రం తాజాగా జీఎస్టీలో సంస్కరణలు తీసుకు వచ్చింది. దీంతో హెల్త్ ఇన్సూరెన్స్‌పై జీఎస్టీని ఎత్తి వేసింది. దాంతో బీమా తీసుకునేందుకు మరింత మంది ముందుకొస్తున్నారు.ఇంటి యజమానికి అకస్మాతుగా ఏదైనా ప్రమాదం జరిగి.. జరగరానిది జరిగితే.. ఇన్సూరెన్స్ పాలసీలు ఆ ఫ్యామిలీకి అక్కర కొస్తున్నాయన్న సంగతి అందరికి తెలిసిందే. ఆ క్రమంలో తక్కువ ప్రీమియంతో ఇండియన్ పోస్టాఫీస్ జీవిత బీమా పాలసీలు తీసుకొచ్చింది. కేవలం వందల్లో ప్రీమియం చెల్లించి.. లక్షల్లో నగదు తీసుకోవచ్చు.

రూ. 755 వార్షిక ప్రీమియంతో రూ. 15 లక్షలు..

పోస్టాఫీస్ ద్వారా రూ. 755 వార్షిక ప్రీమియంతో రూ. 15 లక్షల వరకు ఈ స్కీమ్ కవరేజీని అందిస్తుంది. బీమా తీసుకున్న వ్యక్తి ఒక వేళ ప్రమాదవశాత్తు మరణిస్తే.. ఆ కుటుంబానికి రూ. 15 లక్షలు చెల్లిస్తారు. ప్రమాదం కారణంగా శాశ్వత అంగవైకల్యం లేదా పూర్తిగా పక్షవాతం వస్తే మొత్తం బీమా చెల్లిస్తారు. ప్రమాదం కారణంగా.. ఆసుపత్రిలో చేరి చికిత్స పొందితే.. అందుకు అయ్యే ఖర్చులకు రూ. లక్ష వరకు చెల్లిస్తారు.ఆసుపత్రిలో సాధారణ వైద్యానికి రోజుకు రూ. 1000 , ఐసీయూలో చేరితే రోజుకు రూ. 2 వేలు చెల్లిస్తారు. ఇక చేయి లేదా కాలు విరిగితే రూ. 25 వేలు అందజేస్తారు. పాలసీదారు ప్రమాదంలో మరణిస్తే లేకుంటే శాశ్వత వైకల్యానికి గురైతే పిల్లల చదువు కోసం రూ. లక్ష, వివాహం కోసం మరో రూ. లక్ష అదనంగా పోస్టల్ శాఖ చెల్లిస్తుంది.

రూ. 399 వార్షిక ప్రీమియంతో రూ. 10 లక్షల వరకు కవరేజీ..

పోస్టాఫీస్ ద్వారా రూ. 399 వార్షిక ప్రీమియంతో రూ.10 లక్షల వరకు ఈ స్కీమ్ కవరేజీని అందించనుంది. బీమా తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణిస్తే.. నామినికి పూర్తిగా బీమా మొత్తం రూ. 10 లక్షలు చెల్లిస్తారు. ప్రమాదం కారణంగా శాశ్వత అంగవైకల్యం లేదా పూర్తిగా పక్షవాతం వస్తే మొత్తం బీమా ర. 10 లక్షలు చెల్లిస్తారు.ఈ ప్రమాదం కారణంగా.. ఆసుపత్రిలో చేరి చికిత్స పొందితే.. అందుకు అయ్యే ఖర్చులకు రూ. 60 వేల వరకు క్లెయిమ్ చేసుకోవచ్చు. ప్రమాదం కారణంగా ఆసుపత్రిలో చేరకుండా కేవలం ఔట్ పేషెంట్ విభాగంలో చికిత్స పొందితే రూ. 30 వేల వరకు కవరేజ్ లభిస్తుంది. ప్రమాదంలో పాలసీదారు మరణిస్తే లేదా శాశ్వత వైకల్యానికి గురైతే.. గరిష్టంగా ఇద్దరు పిల్లల చదువు కోసం రూ. లక్ష వరకు లేదా పాలసీలో పేర్కొన్న శాతం మొత్తాన్ని చెల్లిస్తారు.ఆసుపత్రిలో చేరితే ప్రతి రోజు రూ. 1000 చొప్పున గరిష్టంగా 10 రోజుల వరకు చెల్లిస్తారు. ప్రమాదంలో మరణిస్తే.. అంత్యక్రియల ఖర్చుల కోసం రూ. 5 వేలు వరకు నామినీకి చెల్లిస్తారు. ఇక ప్రమాదం జరిగినప్పుడు కుటుంబ సభ్యులు ఆసుపత్రికి వెళ్లడానికి అయ్యే రవాణా ఖర్చులకుగాను రూ. 25 వేల వరకు చెల్లించే అవకాశం ఉంది. అయితే ఈ పథకం పొందడానికి ఇండియా పోస్ట్ పేమేంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ)లో ఖాతా తప్పనిసరిగా ఉండాల్సి ఉంది. ఈ పాలసీని ప్రతి ఏడాది రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు సైతం ఉంది.

## భారత ఫార్మా సీడీఎంఓ కంపెనీలకు ఊతం



వాషింగ్టన్: అమెరికా-చైనాల మధ్య వాణిజ్య యుద్ధం ముదురుతోంది. అమెరికా సెనెట్ తాజాగా యూఎస్ బయోసెక్యూర్ యాక్ట్‌తో కూడిన నేషనల్ డిఫెన్స్ ఆథరైజేషన్ యాక్ట్ (ఎన్‌డీఏఏ)కు ఆమోదం తెలిపింది. ప్రతినిధుల సభ, అధ్యక్షుడు ట్రంప్ ఇంకా ఈ బిల్లుకు ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ రెండు ప్రక్రియలు పూర్తయితే ఇది చట్టంగా మారి అమల్లోకి వస్తుంది. అమెరికా బయోటెక్, హెల్త్ డేటా కంపెనీల్లో చైనా బయోటెక్, ఫార్మా కంపెనీలు పెట్టే పెట్టుబడులకు ఈ చట్టంతో తెరపడుతుందని భావిస్తున్నారు. ఈ చట్టం కింద అమెరికా రక్షణ శాఖ (పెంటగాన్) ఏదైనా చైనా ఫార్మా కంపెనీ, చైనా సైన్యం కనుసన్నల్లో పని చేస్తోందని భావిస్తే ఆ కంపెనీ అమెరికా బయోటెక్, హెల్త్‌కేర్ డేటా కంపెనీల్లో పెట్టే పెట్టుబడులను దేశ భద్రత పేరుతో అమెరికా ప్రభుత్వం అడ్డుకోవచ్చు. ఇప్పటికే ఉప్పు-నిప్పుల్లా ఉన్న అమెరికా-చైనా వాణిజ్య సంబంధాలు ఈ చట్టంతో మరింత వేడెక్కే అవకాశం ఉందని భావిస్తున్నారు.భారీ మార్కెట్: అమెరికా ఫార్మా కంపెనీలు ప్రస్తుతం ఏటా 4,100 కోట్ల డాలర్ల నుంచి 4,370 కోట్ల డాలర్ల విలువైన సీడీఎంఓ సేవలను ఔట్‌సోర్స్ చేసుకుంటున్నాయి. 2034 నాటికి ఇది 8,400 కోట్ల డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఎఫ్‌డీఏ ఆమోదిత ప్లాంట్లు అత్యధికంగా ఉన్న భారత్‌కు ఇది ఎంతో కలిసి వస్తుందని భావిస్తున్నారు.

మన కంపెనీలకు మేలే

ఈ చట్టం భారత ఫార్మా రంగానికి చెందిన కాంట్రాక్ట్ డెవల్‌పమెంట్, మాన్యుఫాక్చరింగ్ ఆర్గనైజేషన్స్ (సీడీఎంఓ)కు మేలు చేస్తుందని భావిస్తున్నారు. దీంతో అమెరికా బయోటెక్, ఫార్మా కంపెనీలు తమ కొత్త ఔషధాల అభివృద్ధి, తయారీ కార్యకలాపాలను భారత్‌లోని సీడీఎంఓ కంపెనీలకు తరలించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇప్పటికే అనేక అమెరికా కంపెనీలు.. భారత్‌కు చెందిన దివీస్ లేబొరేటరీస్, లారస్ ల్యాబ్స్, న్యూలాండ్ లేబొరేటరీస్, జుబిలెంట్ ఫార్మా, పిరామల్ ఫార్మా వంటి ఫార్మా కంపెనీల నుంచి ఈ సేవలు అందుకుంటున్నాయి. తాజా పరిణామాలతో ఇది మరింత పెరగనుంది.

## హెచ్‌సీఎల్ టెక్ లాభం రూ 4235 కోట్లు




న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) సెప్టెంబరుతో ముగిసిన రెండో త్రైమాసికానికి (క్యూ2) హెచ్‌సీఎల్ టెక్ రూ.4,235 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని ప్రకటించింది. వార్షిక ప్రాతిపదిక లాభంలో ఎలాంటి వృద్ధి లేనప్పటికీ, ఈ జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో నమోదైన రూ.3,843 కోట్ల లాభంతో పోలిస్తే 10.2 శాతం పెరిగింది. ఈ క్యూ2లో కంపెనీ ఏకీకృత ఆదాయం మాత్రం వార్షిక ప్రాతిపదికన 10.6 శాతం పెరిగి రూ.31,942 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఇదే కాలానికి ఆదాయం రూ.28,862 కోట్లుగా నమోదైంది. ఈ క్యూ1లో నమోదైన రూ.30,349 కోట్ల రెవెన్యూతో పోలిస్తే 5.25 శాతం వృద్ధి నమోదైంది. ఈ ఆర్థిక సంవత్సరం మొత్తానికి ఆదాయం వృద్ధి అంచనాను గతంలో ప్రకటించిన 3-5 శాతంగా కొనసాగించినప్పటికీ, సేవల ఆదా య వృద్ధి అంచనాను మాత్రం 3-5 శాతం నుంచి 4-5 శాతానికి మెరుగుపరిచిందికాగా, ఈ త్రైమాసిక ఆర్థిక ఫలితాల సందర్భంగా హెచ్‌సీఎల్ టెక్ తన వాటాదారులకు ఒక్కో షేరుకు రూ.12 మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. డివిడెండ్‌కు అర్హులైన వాటాదారుల ఎంపికకు రికార్డు తేదీని ఈ నెల 17గా నిర్ణయించిన కంపెనీ.. 28న చెల్లింపులు చేపట్టనుంది. హెచ్‌సీఎల్ వరుసగా 91 త్రైమాసికాలుగా డివిడెండ్ ప్రకటిస్తూ వస్తోంది.గడిచిన త్రైమాసికంలో హెచ్‌సీఎల్ టెక్ ఉద్యోగులు నికరంగా 3,489 మంది పెరిగి 2,26,640కి చేరుకున్నారు.

## బం గరం గరం

న్యూఢిల్లీ: పసిడి, వెండి పరుగు ఆపనంటున్నాయి. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం ధర సోమవారం రూ.1,950 పెరిగి సరికొత్త జీవితకాల గరిష్ఠస్థాయి రూ.1,27,950కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛత లోహమూ అదే స్థాయిలో ఎగబాకి కొత్త ఆల్ టైం రికార్డు స్థాయి రూ.1,27,350 కి పెరిగింది. కిలో వెండి సైతం ఏకంగా రూ.7,500 పెరుగుదలతో రూ.1.79 లక్షల ధర పలికింది. సిల్వర్‌కూ ఇది కొత్త రికార్డే. అంతర్జాతీయంగా వీటి ధరలు మరింత ఎగబాకడమే ఇందుకు ప్రధాన కారణం. కాగా ప్రొద్దుటూరులో 10 గ్రాముల బంగారం ఏకంగా రూ.1.30,200 పలికింది. మరోవైపు ఔన్స్ (31.10 గ్రాములు) బంగారం దాదాపు 2 శాతం ఎగబాకి సరికొత్త రికార్డు స్థాయి 4,084 డాలర్లకు చేరింది. సిల్వర్ సైతం దాదాపు 3 శాతం పెరుగుదలతో ఆల్‌టైం గరిష్ఠ స్థాయి 51.74 డాలర్లకు చేరుకుంది.ధనత్రయోదశి నాటికి రూ.1.30 లక్షలకు: ఈ ఏడాదిలో బంగారం ధరలు ఇప్పటికే 50% పెరిగాయి. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు కొనసాగితే, ఈ ధనత్రయోదశి (శనివారం) నాటికి 10 గ్రాముల బంగారం రూ.1.30 లక్షలు దాటవచ్చని ఎస్ఎంసీ గ్లోబల్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ హెడ్ వందన భారతి అభిప్రాయపడ్డారు. వచ్చే ఏడాది తొలినాళ్లలో ధర రూ.1.50 లక్షలకు చేరుకోవచ్చని ఆమె అంచనా వేశారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006